




# బడిలో పండుగ

ఉల్లాసంగా.. ఉత్సాహంగా మెగా పీటీఎం 3.0

- పలు పాఠశాలల్లో ముఖ్య అతిథులుగా హాజరైన స్పీకర్ అయ్యన్న, హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు
- పాఠశాలల అభివృద్ధి ప్రణాళికలపై చర్చ
- ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం



హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు




జోగంపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అనకాపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): **జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో శుక్రవారం పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 'మెగా పేరెంట్-టీచర్ సమావేశాలను (మెగా పీటీఎం-3.0) పెద్ద ఎత్తున నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది.**

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యాభివృద్ధికి పలు చర్యలు చేపట్టింది. అదే విధంగా కొత్త సంస్కరణలను అమలు చేస్తున్నదని. ఇందులో భాగంగా పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల పురోగతి, మౌలిక వసతులు, ఇతర అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించే కొత్త సంప్రదాయానికి తెర తీసింది. ఇందులో భాగంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో జూలై నెలలో ఒకసారి ఇటువంటి సమావేశాన్ని నిర్వహించింది. తాజాగా శుక్రవారం మరోసారి 'మెగా పీటీఎం 3.0' ఏర్పాటు చేసింది. వివిధ ప్రభుత్వ యాజమాన్యాల్లోని అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించిన సమావేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్దలు హాజరయ్యారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ... మిగతా 8వ పేజీలో

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం

- పట్టుదలతో చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు
- ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి
- శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

గొలుగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యాభివృద్ధి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. మండలంలోని జోగంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 'తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించేందుకు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా కృషి చేస్తున్నారని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక ప్రణాళికను రూపొందించి అమలు చేయిస్తున్నారని చెప్పారు. విద్యార్థి దశలో పట్టుదలతో చదువుంటే భవిష్యత్తులో మంచి ఉద్యోగం సాధించి, ఉన్నతంగా జీవించే అవకాశం వుంటుందని అన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపైనే వుందని చెప్పారు. పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ... మిగతా 8వ పేజీలో

## విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాం : మంత్రి అనిత

పాయకరావుపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆమె మాటాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని, ఇందుకోసం వారి నడవడికలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. అనంతరం ఆమె విద్యార్థినులు, తల్లిదండ్రులతో సెల్ఫీలు దిగారు.



పాయకరావుపేటలో విద్యార్థినులు, తల్లిదండ్రులతో సెల్ఫీ తీసుకుంటున్న మంత్రి అనిత

# వన్డే వార్

## నేడే భారత్- దక్షిణాఫ్రికా మ్యాచ్

- కీలక సమరానికి సిద్ధమైన ఏసీఏ- వీడీసీఏ స్టేడియం
- అందరిదృష్టి విరాట్ కోహ్లి, రోహిత్‌శర్మలపైనే...
- లోకల్ బాయ్ నితీశ్‌కుమార్ రెడ్డికి చోటు దక్కేనా?





విశాఖపట్నం స్పోర్ట్స్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): **పోతినమల్లయ్యపాలెంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య శనివారం జరగనున్న అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌కు సర్వం సిద్ధమైంది. మూడు వన్డేల సిరీస్‌లో ఇరుజట్లు 1-1తో సమంగా ఉన్న నేపథ్యంలో ఇక్కడ జరిగిన చివరి మ్యాచ్ కీలకంగా మారింది. గెలుపు కోసం ఇరుజట్ల సారథులు వ్యూహ ప్రతి వ్యూహాలతో సన్నద్ధమవుతున్నారు.**

### అందరి దృష్టి విరాట్, రోహిత్ శర్మలపైనే..

క్రీడాభిమానుల దృష్టి అంతా విరాట్ కోహ్లి, రోహిత్‌శర్మలపైనే ఉంది. వరుసగా రెండు మ్యాచ్‌లలో సెంచరీలతో చెలరేగిన కోహ్లి...ఈ మ్యాచ్‌లో కూడా సెంచరీ సాధించాలని ఆకాంక్షిస్తున్నారు. ఇప్పటివరకూ ఇక్కడ జరిగిన వన్డేల్లో కోహ్లి మూడు సెంచరీలు చేశాడు. ఇక ఇక్కడి పిచ్‌పై అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డు రోహిత్‌శర్మ పేరిట ఉంది. దీంతో అతను కూడా రాణించే అవకాశాలు ఉన్నాయని ప్రేక్షకులు ఆశిస్తున్నారు. అంతేకాకుండా విరాట్, రోహిత్‌లకు విశాఖలో ఇదే చివరి మ్యాచ్‌గా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది.

### నో సీటు నంబర్ విధానం

ఈ మ్యాచ్‌కు సీటు నంబరింగ్ విధానం అమలు చేయకపోవడం చర్చనీయాంశమైంది. ఫస్ట్ కమ్ ఫస్ట్ మాదిరిగా ముందు వచ్చినవారు తమకు ఇష్టమైన సీట్లలో కూర్చునే విధానాన్ని అమలు చేయనున్న నేపథ్యంలో ప్రేక్షకులలో ఆందోళన నెలకొంది. మ్యాచ్‌కు కనీసం రెండు గంటల ముందుగా స్టేడియంలోకి వెళ్లకపోతే ముందు సీట్లు లభించవని భావిస్తున్నారు. ఈ విధానంతో సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంది.

### ఇరుజట్ల సాధన

ఇరుజట్లు శుక్రవారం ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో సాధన చేశాయి. దక్షిణాఫ్రికా ఆటగాళ్లు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాధన చేయగా, భారత్ ఆటగాళ్లు సాయంత్రం నెట్ ప్రాక్టీస్ చేశారు.

### లోకల్ బాయ్ నితీశ్‌కు చాన్స్ దక్కేనా?



ఈ మ్యాచ్‌లో లోకల్ బాయ్ నితీశ్‌కుమార్‌రెడ్డికి తుది జట్టులో స్థానం దక్కుతుందో లేదో అనే ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది. రాంచీ, రాయ్‌పూర్‌లో జరిగిన రెండు వన్డేలలో నితీశ్‌కుమార్‌రెడ్డి బెంచ్‌కే పరిమితమయ్యాడు. రాంచీలో జరిగిన తొలి వన్డేలో మిడిల్ ఆర్డర్‌లో రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్ విఫలం కావడంతో రెండో వన్డేలో నితీశ్ తుది జట్టులో చేరతాడని క్రీడాభిమానులు ఆశించారు. అయితే రెండో వన్డేలో కూడా నితీశ్ కుమార్‌రెడ్డిని బెంచ్‌కే పరిమితం చేశారు. రెండో వన్డేలో రుతురాజ్ గైక్వాడ్ సెంచరీతో చెలరేగి తన స్థానాన్ని పదిలం చేసుకోగా, ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ రనౌటై నిరాశపరిచాడు. దీంతో మూడో వన్డేకు వాషింగ్టన్ సుందర్ స్థానంలో మరొక ఆల్‌రౌండర్‌ను తీసుకోవాల్సి వస్తే నితీశ్‌కుమార్‌రెడ్డికి చోటు దక్కే అవకాశాలున్నాయని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నారు.

## ఆర్‌వీఎన్‌ఎల్ ఈడీగా వేగి రాముునాయుడు

- స్వస్థలం మాడుగుల మండలం కస్పా జగన్నాథపురం



వేగి రామునాయుడు

విశాఖపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీఎన్‌ఎల్) విశాఖపట్నం యూనిట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వేగి రామునాయుడు నియమితులయ్యారు. ఈయన స్వస్థలం మాడుగుల మండలంలోని కస్పా జగన్నాథపురం. రామునాయుడు ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ (ఐఆర్ఎస్ఈ) 1993 బ్యాచ్‌కు చెందిన అధికారి. రైల్వే, జాతీయ రహదారుల నిర్మాణం, ఆర్‌వీఎన్‌ఎల్ ప్రాజెక్టుల పర్యవేక్షణ పనులను మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్నారు. గతంలో రామునాయుడు విశాఖపట్నం ఆర్‌వీఎన్‌ఎల్‌లో గ్రూపు జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించారు. ఆ సమయంలో మేజర్ ప్రాజెక్టులు, రైల్వే మౌలిక వసతుల పనులను చేపట్టారు. సంబల్‌పూర్-టిట్లాఘర్ రైల్వే లైన్ 182 కి.మీ. పొడవున విస్తరణ, ఖుర్దా రోడ్డులో ఎంఈఎంయు షెడ్ నిర్మాణం, విశాఖపట్నం వడ్లపూడిలో వ్యాగన్ వర్క్‌షాపు నిర్మాణం, సామర్లకోట నుంచి అచ్చంపేట వరకు 12.25 కిలోమీటర్ల జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించడం వంటి పనులు పర్యవేక్షించారు.

## నూకాంబిక ఆలయ ఈవోగా శ్రీధర్



ఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్

అనకాపల్లి టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయ ఈవోగా యాళ్ల శ్రీధర్ శుక్రవారం ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం దువ్వా గ్రామం లోని దానేశ్వరి అమ్మవారి ఆలయం ఈవోగా పనిచేస్తూ... సహాయ కమిషనర్ హోదాలో అనకాపల్లి నూకాంబిక అమ్మ వారి ఆలయానికి బదిలీ అయ్యారు. ఆయనను ఆలయ చైర్మన్ పీలా నాగశ్రీను, ధర్మకర్తలు సత్కరించి అభినందించారు.

# ఉద్యానంపై నిర్లక్ష్యం!

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి) **ఉద్యాన పంటల సాగును ప్రోత్సాహించేందుకు ఏర్పాటు చేసిన ఉద్యాన శాఖ నర్సరీలు, శిక్షణ కేంద్రాలు నిర్లక్ష్యం నీడలో కునారిల్లుతున్నాయి. జిల్లాలో మూడు శిక్షణ కేంద్రాలు వుండగా ఆరేళ్ల నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో రెండు కేంద్రాలు మూతపడ్డాయి. దీంతో ఉద్యాన పంటలను సాగు చేసే రైతులకు అవసరమైన మొక్కలు, ఆధునిక శిక్షణ కార్యక్రమాలు అందడంలేదు.**

### కళ తప్పిన నర్సరీలు, శిక్షణ కేంద్రాలు

- ఒక్క ఏడాది కూడా నిర్వహణ నిధులివ్వని గత ప్రభుత్వం
- కుంచంగి, వైఎన్‌పాలెంలో నిలిచిన మొక్కల పెంపకం, శిక్షణ కార్యక్రమాలు
- రైతులకు అందని మొక్కలు, విత్తనాలు
- కూటమి ప్రభుత్వం పట్టించుకోవాలని రైతుల వినతి



కుంచంగిలో రైతు శిక్షణ కేంద్రం దుస్థితి

పూలు, కూరగాయలు, పండ్ల తోటలు వంటి ఉద్యాన పంటల సాగుకు ఆసక్తి చూపే రైతులకు ఆయా పంటల సాగుపై శిక్షణ ఇవ్వడమే కాకుండా నర్సరీల నిర్వహణ ద్వారా రైతులకు తక్కువ ధరకు మొక్కలు అందించడానికి ప్రభుత్వం ఉద్యాన శిక్షణ కేంద్రాలు, నర్సరీలను ఏర్పాటు చేసింది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు 2014 నుంచి 2018వ సంవత్సరం వరకు ఉద్యాన కేంద్రాల్లో నర్సరీల పెంపకం, రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఏటా వీటి నిర్వహణకు నిధులు మంజూరు చేసి, రైతులకు మేలు రకం వంగడాలు, మొక్కలను పంపిణీ చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ.. ఉద్యాన ... మిగతా 8వ పేజీలో




కుంచంగిలో ఉద్యాన శాఖ క్షేత్రం



శాకంబరీ దేవి అలంకరణలో చండీమాత

## శాకంబరి అవతారంలో చండీమాత

### 200 కిలోల కూరగాయలతో అలంకరణ

కొత్తూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి గాంధీనగరంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న చండీయాగ మహోత్సవంలో భాగంగా శుక్రవారం చండీమాత శాకంబరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి అలంకరణ కోసం వివిధ రకాలకు చెందిన సుమారు 200 కిలోల కూరగాయాలను వినియోగించారు. శాకంబరి అలంకరణలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చారు.

# గుడి.. వెనుకబడి

### ఈ ఏడాది జూన్ నుంచి భక్తుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్న ప్రభుత్వం

- ర్యాంకింగ్‌లో వెనుకబడిన ఉమ్మడి జిల్లా ఆలయాలు
- ఐదో స్థానంలో సింహాచలం దేవస్థానం, ఏడో స్థానంలో కనకమహాలక్ష్మి ఆలయం
- సదుపాయాలపై భక్తుల అసంతృప్తి
- సింహాచలంలో ప్రసాదం రుచిగా లేదని ఫిర్యాదులు
- కనకమహాలక్ష్మి ఆలయంలో పారిశుధ్యలోపం
- తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సీఎస్ ఆదేశం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి) జిల్లాలోని ప్రధాన దేవాలయాల్లో సేవలపై భక్తులు సంతృప్తికరంగా లేరు. కొన్ని లోపాలు ఉన్నాయని వాటిని సవరించుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తుల నుంచి తీసుకున్న అభిప్రాయాల ప్రకారం ఇచ్చిన ర్యాంకింగ్‌లో జిల్లాలోని ప్రధాన దేవాలయాలు రెండూ వెనుకబడి ఉన్నాయి. సింహాచలం దేవస్థానం 5వ స్థానంలో ఉండగా, కనకమహాలక్ష్మి దేవస్థానం 7వ స్థానంలో ఉంది. వీటిపై చీఫ్ సెక్రటరీ విజయానంద్ గురువారం సమీక్షించారు. ఆ రెండు ఆలయాల్లో భక్తులకు మరింత మెరుగైన వసతులు లభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు సూచించారు. సింహాచలం దేవస్థానానికి కొత్త ఈఓ వచ్చారని, సర్దుకుంటున్నారని, కనకమహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించి మరిన్ని చర్యలు చేపడతామని కలెక్టర్ సమాధానం ఇచ్చారు.



### సర్వే ఎలా చేశారంటే...?

రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సూచిస్తోంది. దీనిపై ప్రజల నుంచి గత ఏడాది జూన్ నుంచి వివిధ అంశాలపై ... మిగతా 8వ పేజీలో

## అదుపుతప్పిన టిప్పర్ లారీ

- బస్‌షెల్టర్‌ను ఢీకొనడంతో కుప్పకూలిన కట్టడం



లారీ ఢీకొనడంతో కుప్పకూలిన బస్‌షెల్టర్

రాంబిల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగాలపాలెం జంక్షన్ వద్ద శుక్రవారం ఉదయం టిప్పర్ లారీ అదుపుతప్పి బస్ షెల్టర్‌ను ఢీకొన్నది. ఈ సంఘటనలో టిప్పర్ లారీ పక్కకు ఒరగ్గా, బస్‌షెల్టర్ శ్లాబ్ మొత్తం కుప్పకూలింది. అనకాపల్లి నుంచి రాజుకోడూరుకు మెటల్‌ను రవాణా చేస్తున్న టిప్పర్ లారీ.. జంగాలపాలెం వద్ద లూప్‌లైన్‌లో నుంచి ఆకస్మికంగా వచ్చిన పాల వ్యాన్‌ను తప్పించే క్రమంలో అదుపు తప్పింది. రోడ్డు పక్కన వున్న బస్‌షెల్టర్‌ను బలంగా ఢీకొని పక్కకు ఒరిగింది. బస్‌షెల్టర్ మొత్తం కుప్పకూలింది. లారీ ముందుభాగం నుజ్జయ్యింది. ఈ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. టిప్పర్ లారీ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

## వెల్చూరులో వైసీపీకి షాక్

**జనసేనలో చేరిన 200 మంది కార్యకర్తలు**



ఎమ్మెల్యే విజయకుమార్ సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ శ్రేణులు

రాంబిల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి):మండలంలోని వెల్చూరు పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు 200 మంది శుక్రవారం అచ్యుతాపురంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఎలమంచిలి మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ సిరిదెల్ల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ అనకాపల్లి నాగరాజు ఆధ్వర్యంలో వార్డుల సభ్యులు, పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు జనసేనలో చేరారు. వారికి ఎమ్మెల్యే విజయకుమార్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పప్పల నూకన్నదొర, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.5 లక్షలతో సీసీ రోడ్డు : జెడ్పీటీసీ



పనులను పరిశీలించిన జెడ్పీటీసీ సభ్యుడు స్వామిసత్యనారాయణ

మునగపాక, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మునగపాక బైపాస్ నుంచి చెరువు కాలువ రోడ్డు మార్గంలో రూ.5లక్షలు జిల్లా పరిషత్ నిధులతో సిమెంట్ రోడ్డు పనులు జరుగుతున్నాయని జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామిసత్యనారాయణ అన్నారు. మండలంలో పలు గ్రామాల్లో జెడ్పీ నిధులతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాడి చంద్రరావు, వెలగా శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## తోటాడ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటీరియల్



విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న లూపిన్ ప్రతినిధులు

మునగపాక, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలో తోటాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 101 మంది విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటీరియల్ ఉచితంగా అందజేశామని హెచ్‌ఎం కోట్ని రామలక్ష్మి తెలిపారు. పరవాడలో ఉన్న లూపిన్ కంపెనీ వారు శుక్రవారం తోటాడ జెడ్పీ స్కూల్లో విద్యార్థులకు ఈ ఆల్ ఇన్‌వన్ ఇచ్చారని చెప్పారు.

## నానో యూరియా వాడి ఫలితాలను చూడండి

» వ్యవసాయ సహాయ సంచాలకుడు సుబ్రహ్మణ్యం

మునగపాక, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైతులు నానో యూరియా వాడి ఫలితాలను చూడాలని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ సహాయ సంచాలకుడు సుబ్రహ్మణ్యం తెలిపారు. మునగపాకలో శుక్రవారం ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నానో యూరియాతో మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఎలా వినియోగించాలో సమీప వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు ద్వారా అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో జ్యోత్స్నకుమారి పాల్గొన్నారు.

## లాభాపేక్ష కోసమే నక్కపల్లిలో డివిజన్

» మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



ర్యాలీలో పాల్గొన్న ధర్మశ్రీ

అచ్యుతాపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేవలం కూటమి నాయకుల లాభాపేక్ష కోసమే నక్కపల్లిలో డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. నక్కపల్లిలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు నిరసనగా అచ్యుతాపురంలో శుక్రవారం వైసీపీ శ్రేణులు చేసిన ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరికీ ఉపయోగపడని విధంగా నక్కపల్లిలో ఆర్‌డీఓ కార్యాలయాన్ని ఏర్పాటుచేస్తున్నారన్నారు. కనీసం ప్రజాభిప్రాయం తీసుకోవాలన్న ఆలోచన కూటమి నాయకులకు లేదన్నారు. కార్యక్రమంలో బొడ్డేడ ప్రసాద్, దేశంశెట్టి శంకరరావు, వాసుపల్లి శ్రీనివాసరావు, ఉమ్మిడి అప్పారావు, నర్మాల కుమార్, కూండ్రపు వెంకునాయుడు, రావి శోభనబాబు, ఉమ్మిడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోటవురట్ల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కైలాసపట్నం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 12 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు నర్సీపట్నం ఏపీఈపీడీసీఎల్ డీఈఈ ఏఈఎం అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరమ్మతుల నేపథ్యంలో కోటవురట్ల, లింగాపురం, జల్లూరు. తంగేడు, సుంకపూర్, బీకేపల్లి, రాజుపేట, గొట్టివాడ, పందూరు, రామచంద్రపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పలు ప్రాంతాల్లో పోలీసుల తనిఖీ



తనిఖీ చేస్తున్న ఎస్ఐ పి.ప్రసాదరావు

మునగపాక, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలో పలు అనుమానిత ప్రాంతాల్లో స్థానిక పోలీసులు శుక్రవారం రాత్రి తనిఖీలు చేశారు. స్థానిక ఎస్.ఐ పి.ప్రసాదరావు శుక్రవారం రాత్రి పలు గ్రామాల్లో పర్యటించారు. చాటుమాటుగా ఉన్న ప్రదేశాలతో పాటు పాడుబడిన బంగ్లాలను తనిఖీ చేశారు. ఇటువంటి ప్రదేశాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు.

# బడి పండుగ భళా

**అన్ని పాఠశాలల్లో సందడిగా పీటీఎం 3.0**

**విద్యార్థుల విద్యాస్థితిపై తల్లిదండ్రులకు సమాచారం**

**సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు**

**పిల్లలతో తల్లిదండ్రులు, టీచర్లు సహపంక్తి భోజనాలు**



ఏటికొప్పాక హైస్కూల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయకుమార్



పాయకరావుపేటరూరల్: శ్రీరాంపురంలో మాట్లాడుతున్న సర్పంచ్ కృష్ణప్రసాద్



ఎలమంచిలి కొత్తపేట సమావేశంలో మాట్లాడుతున్న పప్పల చలపతిరావు

ఎలమంచిలి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి):

విద్యా రంగంలో నూతన విధానాలను ప్రవేశపెట్టి విద్యా వ్యాప్తికి కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. శుక్రవారం మునిసిపాలిటీతో పాటు మండలంలోని అన్ని విద్యా సంస్థల్లోనూ ఆనందోత్సాహాల నడుమ పేరెంట్స్, ఉపాధ్యాయుల సమావేశాలను నిర్వహించారు. ఏటికొప్పాక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పట్టణంలోని కొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖామంత్రి లోకేశ్ విద్యార్థుల ఉన్నతికి ప్రవేశపెడుతున్న విధానాలతో విద్యా రంగం మరింత ఉజ్వల స్థితికి చేరుకుంటుందన్నారు. ఈసందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి వక్తలు అభినందించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి తల్లిదండ్రులు మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, ఎంపీడీఓ కేఎస్. కొండలరావు, ఎంఈవోలు అరుణ్‌కుమార్, సూర్యప్రకాశరావు, కూటమి నేతలు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, కాండ్రకోట చిరంజీవి, కరణం రవి, కొఠారు శ్రీను, పూటకూటి రమేశ్, సర్పంచ్ భజంత్రీల లక్ష్మి, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పాయకరావుపేట రూరల్‌లో..**

మండలంలోని అన్ని పాఠశాలలో శుక్రవారం మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ 3.0 పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సమావేశాలలో విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని పాఠశాలలోని మౌలిక సదుపాయాలు, సమస్యలు తదితర అంశాలపై గురించి చర్చించారు. సత్యవరం, పెంటకోట, మంగవరం, వెంకటనగరం, రాజానగరం, శ్రీరాంపురం, అరట్లకోట, పెదరాంభద్రపురం, గుంటపల్లి, పీఎల్.పురం తదితర గ్రామాలలో నిర్వహించిన సమావేశాల్లో సర్పంచులు వంకా వెంటరమణ, గారా కృష్ణప్రసాద్, పులగపూరి అప్పలనర్స, పీఏసీఎస్ చైర్‌పర్సన్‌లు చిక్కాల శ్రీనివాసరావు, గెడ్డం కన్నబాబు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**మునగపాకలో..**

నాణ్యమైన విద్య ప్రభుత్వ బడుల్లో లభ్యమవుతుందని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అన్నారు. మండలంలో అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం పీటీఎం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మునగ పాక జడ్పీ హైస్కూల్ ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యా య వృత్తిలో పట్టా పొందిన వారు ప్రభుత్వ బడుల్లో బోధనలు చేస్తారన్నారు. గవర కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మునగపాక జెడ్పీ స్కూల్లో చదువుకున్న వారు అన్ని రంగాల్లో సమర్థను చాటుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యుడు బద్దెం సూర్యనారాయణ, సర్పంచ్ దిమ్మల అప్పారావు, హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ ఆడారి సూర్యచంద్రరామారావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ విల్లూరి నూకనర్సింగరావు, ఆడారి లక్ష్మణరావు, పెంటకోట సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే వాడ్రాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీటీఎం సమావేశంలో పలువురు తల్లులు మధ్యాహ్న భోజనం అంశంపై ప్రశ్నించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.



ఎస్.రాయవరం: కొరుప్రోలు పాఠశాలలో విద్యార్థుల కోటాటం



నక్కపల్లి బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతున్న వెంకటేశ్



అచ్యుతాపురం: ఖాజీపాలెం హైస్కూల్‌లో మాట్లాడుతున్న తులసీ రామ్

**రాంబిల్లిలో..**

మండలంలో శుక్రవారం మెగా పేరెంట్, టీచర్స్ సమావేశాలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సమావేశాలు జరిగాయి. పాఠశాలల్లో వసతులు, విద్యాప్రమాణాలు, విద్యాభివృద్ధి కార్యక్రమాలు, మధ్యాహ్న భోజనాలు తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎం.సూర్యారావు, సూర్యనారాయణ, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు వి.దిన్‌బాబు, జనసేన మండల అధ్యక్షుడు పప్పల నూకన్నదొర, రాంబిల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎరిపల్లి చిట్టిబాబు, తెలుగుయువత మండల అధ్యక్షుడు ఎరిపల్లి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

**కోటవురట్లలో..**

విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రులు కీలకపాత్ర పోషించాలని టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి లాలం కాశీనాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లు ఘనంగా నిర్వహించారు. కోటవురట్ల హైస్కూల్, జూనియర్ కళాశాల, జల్లూరు హైస్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించారు. కోటవురట్ల, జల్లూరు హైస్కూళ్ల లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు జానకి శ్రీనివాసరావు, తహశీల్దార్ తిరుమలబాబు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈవో రామారావు, హైస్కూళ్ల హెచ్‌ఎంలు సుకుమార్, శ్రీనివాస్‌మూర్తి, నిర్మలకుమారి, లక్ష్మీనారాయణ, వైసీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు సూర్యారావు పాల్గొన్నారు.

**ఎస్.రాయవరంలో..**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మెగా పీటీఎం 3.0 సమావేశాలను ఆయా పాఠశాలల హెచ్‌ఎంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొరుప్రోలు జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంపీపీ కె వెంకటలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని తల్లిదండ్రులు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. లీప్ యాప్‌ను విద్యార్థుల తల్లిదండ్రుల సెల్‌ఫోన్లలో ఇన్‌స్టాల్ చేయించారు. గుడివాడ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ఎస్ వెంకటరాజు పాల్గొన్నారు. పెదుప్పలంలో పాఠశాలలో స్థానిక నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచులు ధూళి శ్రీనుబాబు, కె.వీరవేణి, టీడీపీ నాయకుడు శ్రీపాదుల గణేశ్ పాల్గొన్నారు.

**అచ్యుతాపురంలో..**

పాఠశాలల అభ్యున్నతికి అంతా సమిష్టిగా పనిచేద్దామని టీడీపీ మండల అధ్యక్షుడు పీలా తులసీరామ్ అన్నారు. ఖాజీపాలెం ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్, టీచర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. దొప్పెర్ల పాఠశాలలో టీడీపీ నాయకుడు కొల్లి వరహాలరావు, ఉప్పవరంలో సత్తిబాబు, ఆవరాజాంలో సర్పంచ్ వియ్యపు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

**నక్కపల్లిలో..**

మండలంలో శుక్రవారం అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎం 3.0 సమావేశాలు పండుగ వాతావరణంలో జరిగాయి. మండలంలోని 76 ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ హైస్కూళ్లలో ఎంఈవో కె.నరేశ్ పర్యవేక్షణలో మెగా పేరెంట్స్ సమావేశాలు విజయవంతంగా ముగిశాయి. నక్కపల్లి గర్ల్స్ హైస్కూల్‌లో ముఖ్యఅతిథిగా టీడీపీ నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్ హాజరయ్యారు. ఎన్‌డీఏ ప్రభుత్వ హయాంలో మంత్రి లోకేశ్ విద్యావ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయని చెప్పారు. నక్కపల్లి, ఉద్దండపురం, బోదిగల్లం, గొడిచెర్ల, చినదొడ్డిగల్లు, జానకయ్యపేట, రాజయ్యపేట, వేంపాడు, దేవవరం, జడ్పీహైస్కూళ్లలోనూ, కేజీబీవీ, డాక్టర్ అంబేడ్కర్ బాలికల గురుకులంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.



మునగపాక హైస్కూల్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ జయలక్ష్మి



రాంబిల్లి: దిమిలి హైస్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న అతిథులు



కోటవురట్ల హైస్కూల్‌లో మాట్లాడుతున్న జానకి శ్రీనివాసరావు

## కనకమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన



కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



ఆలయంలో లక్ష కుంకుమార్చన పూజలో పాల్గొన్న భక్తులు

ఎలమంచిలి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ధర్మవరంలో కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శుక్రవారం 1008 మంది పుణ్య స్త్రీలచే లక్ష కుంకుమార్చనను నిర్వహించారు. మార్గశిర మాసం మూడో శుక్రవారం కావడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 1008 మంది పుణ్య స్త్రీలచే ఆలయ అర్చకులు కోటి పంతులు పర్యవేక్షణలో లక్ష కుంకుమార్చన పూజను రెండున్నర గంటల పాటు నిర్వహించారు.

అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ కొఠారు సాంబ, ప్రతినిధులు భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : పప్పల

ఎలమంచిలి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ దోహదపడుతుందని మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు అన్నారు. శుక్రవారం పట్టణ టీడీపీ కార్యాలయంలో పట్టణ, మండల పార్టీల అధ్యక్షులు గొర్లె నానాజీ, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, లాలం భరత్ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ ప్రజలకు ప్రజారంజక పాలన అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా మరిని సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుతానిదేనన్నారు. అన్ని రంగాల్లోనూ అగ్రభాగాన నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం శ్రమిస్తున్నారన్నారు. నియోజకవర్గం ప్రజల నుంచి వస్తున్న వినతులను శాఖల వారీగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను సత్వరం పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మునిసిపాలిటీలో నెలకొన్న పలు సమస్యలతో పాటు ఇతర సమస్యలను వినతుల రూపంలో ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాన సూర్యనాగేశ్వరరావు, ఆడారి రమణబాబు, కరణం రవి, గొర్లె బాబూరావు, కర్రెడ్ల వెంకట మల్లికార్జునరావు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ చలపతిరావు

## శ్లాబ్ పెచ్చులు రాలుతున్న పాఠశాల భవనం

» ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

పాయకరావుపేట రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటనగరం పంచాయతీ శివారు రాజానగరం ప్రాథమిక పాఠశాల భవనాలు శ్లాబు పెచ్చులు ఊడి పడుతున్నాయి. సన్‌సైడ్ పూర్తిగా దెబ్బతిని పెచ్చులు కింద పడుతుండడంతో ఎపుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. మూడు రోజుల కిందట పిల్లలు బయట ఆడుకుంటున్న సమయంలో పైనుంచి పెద్ద సిమెంటు పెచ్చులు ఊడి పడ్డాయని ఉపాధ్యాయులు తెలిపారు. నాడు-నేడు పనులలో భాగంగా పాఠశాలలో పనులు చేశారు. చేసిన కొద్ది సంవత్సరాలలోనే పెచ్చులూడి పడిపోతుండడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల మీద పెచ్చులూడి పడి గాయాలు పాలయితే బాధ్యత ఎవరు తీసుకుంటారని గ్రామస్థులు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల భవనానికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



పాఠశాల భవనం శ్లాబ్ పెచ్చులూడుతున్న దృశ్యం

## భజంత్రీల శివను పరామర్శించిన హోం మంత్రి

పాయకరావుపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పాయకరావుపేటకు చెందిన టీడీపీ నాయకుడు భజంత్రీల కొండబాబు కుమారుడు శివను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పరామర్శించారు. తీవ్ర అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేయించుకున్న శివ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి వెంట రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియంకేరి తదితరులున్నారు.

## 'డ్రైనేజీపై కింద కర్రలను తొలగించాలి'

పాయకరావుపేట రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుమారపురం గ్రామంలో డ్రైనేజీపై కల్వర్టుల నిర్మాణానికి వేసిన సెంట్రింగ్ కర్రలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలో ఆరు నెలల క్రితం వీధులలో రాకపోకలు సాగించడానికి డ్రైనేజీలపై చిన్న కాంక్రీటు కల్వర్టులు నిర్మించారని, వాటి నిర్మాణంలో వాడిన సెంట్రింగ్ కర్రలు ఇంతవరకు తొలగించకపోవడంతో మురికి నీరు రోడ్డుపైకి రావడంతో ఇబ్బందులు పడుతున్నామని వారంటున్నారు. దీనిపై పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన నీలాపు వెంకటరెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ దారిలో పాఠశాల విద్యార్థులు నిత్యం వెళ్లడానికి అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీకి అడ్డుగా ఉన్న కర్రలు, పూడికను తొలగించాలని కోరుతున్నారు.

## ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు..

**రిక్షా కార్మికుడు చందక అప్పారావు ఆవేదన**

**పనులు ఆపమని బెదిరించి, దౌర్జాన్యానికి దిగుతున్నారు..**

**ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని ఆరోపణ**



ఆధారాలు చూపుతున్న బాధితులు చందక అప్పారావు దంపతులు

పాయకరావుపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి):స్థానిక బృందావనం కాలనీలో తాము చేపడుతున్న ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన చందక అప్పారావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన అందించిన వివరాలిలా ఉన్నాయి. పాయకరావుపేటలో చందక అప్పారావు రిక్షా నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయన 2019వ సంవత్సరంలో పట్టణంలో బృందావనం కాలనీలో సర్వే నం.132/1ఎలో 77 గజాల ఇంటి స్థలాన్ని కొనుగోలు చేశాడు. ఇటీవల పంచాయతీ నుంచి ఇంటి ప్లాన్‌కి అప్రూవల్ తెచ్చుకుని పనులు చేపడుతుండగా కొంతమంది వ్యక్తులు వచ్చి ఇంటి స్థలాన్ని తమకు అమ్మాలని వత్తిడి చేస్తున్నారని అప్పారావు విలేకర్లకు తెలిపారు. ఇందుకు తాను అంగీకరించకపోవడంతో కొద్ది రోజులుగా పట్టణానికి చెందిన వ్యక్తి వచ్చి ఇంటి నిర్మాణ పనుల ఆపివేయాలంటూ గొడవకు దిగుతున్నాడన్నారు. అంతేకాకుండా తనపై దౌర్జన్యం చేస్తూ భయపెడుతున్నాడని వాపోయారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, పోలీసులు తనకు రక్షణ కల్పించాలని చందక అప్పారావు కోరారు.

## రాష్ట్ర స్థాయి అండర్-17 ఫుట్‌బాల్ పోటీలకు లతిక్‌కుమార్

అనకాపల్లి టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నర్సారావుపేటలో ఈ నెల 6 నుంచి జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఉమ్మడి విశాఖ జిల్లా తరఫున అనకాపల్లి జీవీఎంసీ ప్రధాన ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి లతిక్‌కుమార్ ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు బ్రహ్మాజీ తెలిపారు. ఈ పోటీల్లో చక్కని ప్రతిభను కనబరిచి జిల్లాకు, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్‌వీ నరసింహం లతిక్‌కుమార్‌ను అభినందించారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు


సాయిరామ్ (ఫైల్‌ఫొటో)

కశింకోట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రౌతువీధికి చెందిన వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్ఐ మనోజ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. కూలి చేస్తూ జీవనం సాగిస్తున్న సాయిరాం ఈ నెల 1న ఇంటి నుంచి పనికి వెళ్లి తిరిగి రాలేదని భార్య పూర్ణేశ్వరి ఫిర్యాదు చేశారన్నారు. సాయిరాం ఐదున్నర అడుగుల ఎత్తు, ఛామనచాయ రంగు కలిగి ఉంటాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు. ఆచూకీ తెలిస్తే 9440796088, 8688096380 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలి

అనకాపల్లి టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ కన్వీనర్ కె.విజయ్, కో-కన్వీనర్ ఎం.బాలాజీ కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం చేకూరలేదన్నారు. జూనియర్ కళాశాలల్లో అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ఉన్న అన్ని నియోజకవర్గాల నుంచి ఇద్దరు చొప్పున మహాసభల నిర్వహణ కమిటీలో స్థానం కల్పించారు. ఈ సమావేశంలో కమిటీ నాయకులు గౌతమ్ మహేష్, శివ, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల సమస్యలపై స్పందించాలి

అనకాపల్లి టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వయో వృద్ధుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని సంఘం అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు కోరారు. స్థానిక వీవీ రమణ రైతు భారతిలో శుక్రవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వృద్ధులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, మందులు, ఆపరేషన్లు కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పింఛన్‌ను రూ.4 వేలు నుంచి రూ.6 వేలకు పెంచాలని కోరారు. జిల్లాలో 50 లక్షల మంది సీనియర్ సిటిజన్లు ఉన్నారని, వారిలో ఎక్కువ మంది ఒంటరి జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు కాండ్రేగుల దుర్గాప్రసాద్, ఆడారి ఉమాశంకర్, పిరాట్ల నరసింహమూర్తి, కర్రి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ధర్నాకు తరలిరండి

అనకాపల్లి టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీల సమస్యల పై ఈ నెల 12న కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.నాగశేషు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఐసీడీఎస్ పీడీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 16 నెలలు కాలం గడిచినా అంగన్‌వాడీల జీతాల సమస్య పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వం ప్రీ స్కూల్‌కు, ప్రైవేట్ కాన్వెంట్‌లకు అనుమతులు ఇవ్వడంతో అంగన్‌వాడీలకు వచ్చే పిల్లల సంఖ్య తగ్గిపోతున్నదన్నారు. ఈ సమస్యలపై చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.కుమారి, వరలక్ష్మి, రామలక్ష్మి, భ్రమరాంబ పాల్గొన్నారు.

## 8 నుంచి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్‌పై ప్రోగ్రాం

అనకాపల్లి టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దాడి వీరునాయుడు కళాశాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం సౌజన్యంతో ఈ నెల 8 నుంచి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్టు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీవీ.రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విద్యాసంస్థల చైర్మన్ దాడి రత్నాకర్‌తో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనకాపల్లి జిల్లా పరిధిలోని అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, అచ్యుతాపురం యూనివర్సిటీ అనుబంధ కళాశాలల అధ్యాపకులకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.రాంబాబుకు, సీడీసీ డీన్ ప్రొఫెసర్ టీవీ.కృష్ణ, డీన్ ఔట్రీచ్ ప్రొఫెసర్ డి.లలిత భాస్కరి, డీవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ పాల్గొన్నారు.





అనకాపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



గవరపాలెం సమావేశంలో మాట్లాడుతున్న బుద్ద నాగజగదీశ్వరరావు



సబ్బవరం: మలునాయుడుపాలెంలో ప్రసంగిస్తున్న గండి బాబ్జీ

# పిల్లల చదువు బాధ్యత తల్లిదండ్రులదే..

**ఉపాధ్యాయులూ బాధ్యత తీసుకోవాలి**

**ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**

**పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం**

అనకాపల్లి రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత వహించాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. నియోజకవర్గంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. అనకాపల్లి మండలంలోని సిరసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను సంరక్షించడమే కాకుండా మంచి నడవడిక, విద్యాబుద్ధులు నేర్పించాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అవసరమని, క్రమశిక్షణతో మెలిగేలా తల్లిదండ్రులు దృష్టిసారించాలన్నారు. అక్కిరెడ్డివానిపాలెం పంచాయతీ శివారు తారకరామకాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాలాపు శాంతి, టీడీపీ నాయకులు సాలాపు సూరిఅప్పారావు, తలారి కాశీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### పట్టణంలో...

**అనకాపల్లి టౌన్:** పట్టణంలోని జూనియర్ కళాశాల, జీవీఎంసీ పాఠశాలల్లో మెగా పీటీఎం ఆత్మీయ సమావేశాలు శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగాయి. పట్టణ బాలికోన్నత పాఠశాల, కస్పావీధి ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గవరపాలెం ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకల సమావేశాల్లో వారు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి విద్యారంగంలో విన్నూత మార్పులు తీసుకువచ్చారన్నారు. అలాగే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పాటు చేసి ఆయా పాఠశాలల్లో అవసరమయ్యే మౌలిక సదుపాయాల పై దృష్టి సారించి సదుపాయాల అమలుకు కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఉన్నతమైన విద్యనభ్యసించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం వల్ల పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగి స్కూల్‌కు మంచి పేరు రావడంలో విద్యార్థులు, తల్లిదండ్రులు కృషి చేస్తున్నారన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య వల్ల భవిష్యత్తు బంగారుబాటగా మారుతుందన్నారు. విద్యార్థి స్థాయికి తగ్గట్టుగా ఉపాధ్యాయులు బోధన జరగడంతో మంచి ఫలితాలు సాధిస్తున్నారనాన్నరు. ఉపాధ్యాయుల కొరత లేకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహించి 16,646 పోస్టులు భర్తీ చేశారన్నారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, స్కూల్ డ్రెస్, పుస్తకాలు వంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందన్నారు. విద్యార్థులు సాధించిన విద్యా ప్రగతిని తల్లిదండ్రులు తెలుసుకునే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ సమావేశాల్లో హెచ్‌ఎంలు సీహెచ్. మహలక్ష్మి, రుదిరరాణి, రమేష్, ఎన్‌సీసీ అధికారి కాండ్రేగుల జనార్ధన్, భోగలింగేశ్వర ఆలయ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరి, స్కూల్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్థానిక జీవీఎంసీ పాఠశాల ఆవరణలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ కుసుమావతి మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల సమయం దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి మార్కులు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అధ్యాపకులు అనసూయ, మోహన్‌కృష్ణ, రమణమ్మ, మైనా తదితరులు పాల్గొన్నారు.

### కొత్తూరులో...

**కొత్తూరు:** ఏఎంఏఎల్ కళాశాలలో మెగా పేరెంట్, టీచర్ మీట్ శుక్రవారం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల బాధ్యతను వివరించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం, పర్యవేక్షణ ఎంతో అవసరమని చెప్పారు. ఫిబ్రవరిలో జరగనున్న పరీక్షల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలో ఉన్న లేబోరేటరీలను తల్లిదండ్రులకు నేరుగా చూపించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.నిరంజన్‌కుమార్, ఇంటర్మీడియట్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్లు దాడి జగదీశ్వరరావు, ఏ.ఎస్.ఎన్.మూర్తి, సూపరింటెండెంట్ పి.అనురాధ పాల్గొన్నారు. కొత్తూరు పంచాయతీలో సర్పంచ్ సప్పారపు లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

### తుమ్మపాలలో...

**తుమ్మపాల:** అనకాపల్లి మండలంలోని తుమ్మపాల, మామిడిపాలెం, దిబ్బపాలెం, కొండుపాలెం తదితర గ్రామాల్లో గల పాఠశాలల్లో శుక్రవారం మెగా పీటీఎం ఉత్సాహంగా జరిగింది. తుమ్మపాలలో జరిగిన కార్యక్రమానికి టీడీపీ మండల అధ్యక్షుడు కర్రి బాబి విద్యార్థులతో మాట్లాడారు. విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధులు వెచ్చిస్తుందని చెప్పారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు పలు ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. అలాగే తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతా కలిసి విందు భోజనాన్ని చేశారు. మామిడిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీటీఎంకు వస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు పువ్వులను అందించి ఉపాధ్యాయ బృందం స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా పాఠశాలలోనికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయి మాట్లాడారు. ఉన్నతమైన విద్యనభ్యసించడం ద్వారా భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని చెప్పారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల సమక్షంలో కరాటే శిక్షణను పొంది అలరించారు.


మామిడిపాలెం పాఠశాలలో కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులు

### కశింకోటలో...

**కశింకోట:** మండల కేంద్రమైన కశింకోట డీవీఎన్ హైస్కూలులో, బాలికోన్నత పాఠశాలల్లో తల్లిదండ్రులు, విద్యార్థుల ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్స్ మీట్) శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమం మండల ప్రత్యేకాధికారిణి వి.ఎల్.సుభాషిణి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ఉన్నత స్థానాల్లో స్థిరపడేంత వరకు విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగిన సూచనలు చేస్తూ ప్రోత్సహించాలని కోరారు. అనంతరం సీఐ అల్లు స్వామినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం అటల్ టింకరింగ్ ల్యాబ్, విద్యార్థులు తయారు సైన్స్ నమూనాలను పరిశీలించారు. అలాగే తాళ్లపాలెం, బయ్యవరం, సోమవరం తదితర గ్రామాల్లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, కాయల మురళీ పాల్గొని తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లలు చదువు పట్ల ఆసక్తి చూసే విధంగా ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఆయా పాఠశాలల ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవో పి.వి.సురేశ్, ఎంపీడీవో చంద్రశేఖరరావు, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, కూటమి నాయకులు వేగి గోపీకృష్ణ, తాకాశి కృష్ణ, మళ్ల లోవకృష్ణ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సిదిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### సబ్బవరంలో...

**సబ్బవరం:** రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు మంత్రి నారా లోకేశ్ శ్రీకారం చుట్టారని టీడీపీ ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ గండి బాబ్జీ పేర్కొన్నారు. మండలంలోని మలునాయుడుపాలెం జడ్పీ హైస్కూల్లో శుక్రవారం జరిగిన పిల్లల విద్యా ప్రమాణాలు తెలుసుకునేందుకు ఈ సమావేశాలు దోహదపడతాయన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. అదే విధంగా గురుకుల విద్యాలయం, ప్రభుత్వ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలు, కస్తూర్బాగాంధీ విద్యాలయం, రావలమ్మపాలెం, ఆరిపాక, మలునాయుడుపాలెం తదితర ప్రాభుత్వ పాఠశాలల్లో పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. క్రీడా పోటీలు, విద్యా పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ బోకం సూర్యకుమారి, ఎంపీడీవో పి పద్మజ, తహశీల్దార్ బి.చిన్నికృష్ణ, పిఏసిఎస్ పర్సన్‌ఇన్‌చార్జి గండి దేముడు, ఎంఇవోలు లక్ష్మణరావు, రవీంద్రబాబు, హెచ్‌ఎం తిరుపతిరావు, ప్రిన్సిపాల్స్ శిరీషారాణి, కేశవరావు, ఎస్‌వో మృదుల, 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు, నేతలు బరణికాన బాబూరావు, దెడ్డం ప్రసాదరావు, ఎస్ నారాయణమూర్తి, చొక్కాకుల గోవింద, చైతన్య, గండి రవికుమార్, బోను నాయుడు, బండారు శ్రీను, ఆడారి నాగరాజు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎస్ఎంసీ చైర్మన్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనవరి 4 నుంచి సీఐటీయూ మహాసభలు

▸▸ **సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు**



సమావేశంలో మాట్లాడుతున్న నరసింగరావు

అనకాపల్లి టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ నగరంలో జనవరి 4వ తేదీ నుంచి అఖిల భారత మహాసభలు నిర్వహిస్తామని సీఐటీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సిహెచ్.నరసింగరావు పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వీవీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి నరసింగరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల హక్కులకు నిరంతరం పోరాడుతున్న సీఐటీయూ మహాసభలు విశాఖపట్నం వేదికగా మొదటిసారిగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రదర్శన, బహిరంగ సభకు అనకాపల్లి జిల్లా నుంచి కార్మిక వర్గాల కుటుంబాలతో సహా హాజరై జయప్రదం చేయాలన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోదీ తెచ్చిన లేబర్‌కోడ్స్‌తో ఈ ప్రాంత కార్మికవర్గం భవిష్యత్తులో మరిన్ని సమస్యలు ఎదుర్కొంటుందన్నారు. రాష్ట్రంలో 13 గంటల వరకు పనిగంటల పెంపుతో కార్మికులు తీవ్ర పని ఒత్తిడి, అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలోనే మోదీ తెచ్చిన లేబర్‌కోడ్స్‌కు వ్యతిరేకంగా పోరాటానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయన్నారు. స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలు, కనీస వేతనాలు వంటి సమస్యలపై మహాసభల్లో చర్చించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరరావు, నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, ఆర్.రాము, దేముడునాయుడు, పరమేశ్వరరావు పాల్గొన్నారు.

## నోషనల్ ఇంక్రిమెంట్ ఉత్తర్వులు అమలుచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న సోమసుందరరావు

అనకాపల్లి టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పెన్షన్‌దారుల నోషనల్ ఇంక్రిమెంట్‌పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి కె.సోమసుందరరావు డిమాండ్ చేశారు. స్థానిక వివేకానంద హాలులో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుప్పిలి చంద్రశేఖర్ అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ పెన్షనర్ల పెన్షన్ రివిజన్ ఏడోవేతన సంఘం సిఫారసు మేరకు 2.57 ఫార్ములా ప్రకారం జరగాల్సిందేనని పేర్కొన్నారు. యూనియన్ ఏపీ సర్కిల్ కార్యదర్శి డబ్బీరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్యాట్ తీర్పును అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా హైకోర్టులో అపీల్ చేసిందన్నారు. ప్రస్తుతం విచారణ చివరి దశలో ఉందని పెన్షనర్లకు అనుకూలమైన తీర్పు రాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎంఆర్ పట్నాయక్ మాట్లాడుతూ పెన్షనర్లు సంఘటితంగా ఉంటే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి పెన్షనర్ల రివిజన్ సమస్య పరిష్కరిస్తుందని చెప్పారు. సమావేశంలో జిల్లా కమిటీ అడ్వయిజర్ వీఆర్‌కె శర్మ, కోశాధికారి పి.బాబురావు, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం ప్రాంతాల నుంచి పెన్షనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనకాపల్లి బ్రాంచి నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్యక్షులుగా ఎడ్ల త్రినాథరావు, అధ్యక్షుడిగా కోన సత్యనారాయణ, కార్యదర్శి పక్కి రమేష్, కోశాధికారిగా వై.కోటిలింగేశ్వరరావుతో పాటు మరి కొంత మందిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మార్టూరులో మృత్తికా దినోత్సవం

తుమ్మపాల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మార్టూరు గ్రామంలో శుక్రవారం మృత్తికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో పి.రంగాచారి మాట్లాడుతూ నేల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత చెప్పారు. రసాయన వ్యర్థాలను నేలలో కలపకూడదని సూచించారు. భూసార పరీక్షలను చేయించుకోవాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. అనంతరం మార్టూరు హైస్కూల్ విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మిద్దె రాజా చంద్రరావు, వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో రంగాచారి

## తీడలో ప్రత్యేక వైద్య శిబిరం


వైద్య శిబిరం ప్రారంభిస్తున్న దాడి రత్నాకర్

కశింకోట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తీడ గ్రామంలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని దాడి వీరునాయుడు కళాశాల చైర్మన్ రత్నాకర్ ప్రారంభించారు. వివిధ ఆస్పత్రుల వైద్యులు రోగులకు తనిఖీలు చేసి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. అనంతరం రత్నాకర్ మాట్లాడుతూ వారం రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలను జరుగుతాయని చెప్పారు. దీనివల్ల విద్యార్థుల్లో సేవాభావం పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేష్, కూటమి నాయకులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## మాతాశిశు మరణాలపై డీఎంహెచ్‌వో సమీక్ష

అనకాపల్లి టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం మాతాశిశు మరణాలపై డీఎంహెచ్‌వో ఎం.హైమావతి సమీక్ష నిర్వహించారు. ఆగస్టు ఒకటి నుంచి మాతాశిశు మరణాల సమీక్షించారు. రెండో త్రైమాసికానికి నాలుగు మాతృ మరణాలు, ఆరు శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భధారణ కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ శ్రీనివాస్, డీఐవో చంద్రశేఖరదేవ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వీరజ్యోతి, డీపీఎంవె ప్రశాంతి, ఎన్టీఆర్ వైద్యాలయం సూపరింటెండెంట్ డి.కృష్ణారావు, గణాంకాధికారి రామచంద్రరావు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

**అర్బన్ ఫైనాన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా**


ప్రజాదర్బార్‌లో వినతిపత్రాలు స్వీకరిస్తున్న పీలా గోవింద సత్యనారాయణ

తుమ్మపాల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కూటమి పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్టు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పలు సమస్యలపై వినతిపత్రాలనుస్వీకరించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడారు. 80వ వార్డు రాజుపాలెంలో దోబీఖానా నిర్మించాలని రజక సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందించారు. కశింకోట మండలం ఏఎస్ పేట గ్రామం వద్ద ఆర్టీసీ బస్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు. అనకాపల్లి మండలానికి చెందిన పలువురు రైతులు పాసు పుస్తకాల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వినతిపత్రాల రూపంలో పీలా గోవింద సత్యనారాయణకు అందించగా అనకాపల్లి తహశీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యలను పరిష్కరించాలని పీలా సూచించారు. ఈ సందర్భంగా పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ డీడీలు కట్టిన లబ్ధిదారులందరికీ ఏపీ టిడ్కో గృహాలు మంజూరు చేయడం ఖాయమన్నారు. ఎన్నికల హామీలను శతశాతం నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



హుకుంపేట బాలికల పాఠశాలలో మాట్లాడుతున్న దొన్నుదొర



పాడేరు ప్రభుత్వ పాఠశాలలో మాట్లాడుతున్న టీడీపీ పాడేరు ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

**» విజయనగరం ఆర్టీసీ జోన్ చైర్మన్ దొన్నుదొర**

హుకుంపేట డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే గిరిజన విద్యార్థులకు భవిష్యత్తు సాధ్యమని విజయనగరం ఆర్టీసీ జోన్ చైర్మన్ దొన్నుదొర అన్నారు. స్థానిక గిరిజన బాలికల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన పేరెంట్, టీచర్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థినుల తల్లిదండ్రులను స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించేందుకు ఉపాధ్యాయుల క్రమ శిక్షణతో బోధించాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు చదువులో రాణించేలా శ్రద్ధ వహించాలని కోరారు. ప్రభుత్వం విద్యా రంగానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అందరికీ అమ్మఒడి పథకం వర్తిస్తున్నట్టు చెప్పారు. ఈ కా ర్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బొంజుబాబు ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు , ఎంపీటీసీ కోమ రమ, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు శం కర్‌నాయుడు, తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు సాగరి సత్యవతి, ఏఎంసీ డైరెక్టర్‌వాసుదేవ్ సూర్యకాంతం, ఎంఈఓలుచెల్లయ్య ఈశ్వరరావు, ఉపాధ్యాయులు కంబిడి సువర్ణరాజు, మీనాకుమారి, ప ద్మ, పమడల బాలాజీ , రమాదేవి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల మెరుగుకు

### తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి: గిడ్డి ఈశ్వరి

పాడేరురూరల్: స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో హెచ్ఎం చల్లంగి విశ్వప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఆతీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యాయులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలన్నారు. అనంతరం హెచ్ఎం విశ్వప్రసాద్ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల తీరు వివరించారు. వివిధ అంశాల్లో ప్రతిభను చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొర్రా విజయరాణి, నాయకులు పి.గోవిందరావు, డి.వెంకటరమణ, బి.జ్యోతికిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇంటర్‌లో విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఎస్పీ షేక్ షహబాజ్ అహమ్మద్ సూచించారు. ఏపీఆర్ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె.ధనలక్ష్మి అధ్యతన నిర్వహించిన పీటీఎంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. విద్యార్థులనుంచి సెల్ ఫోన్‌లు దూరం చేయాలన్నారు. యువతపై గంజాయి, మత్తు పదార్థాల ప్రభావం పడకుండా తల్లిదండ్రులు చూడాలన్నారు. పరీక్షల సమయంలో పిల్లలపై తల్లిదండ్రులు వత్తిడి తేవద్దని సూచించారు. జనసేన పార్టీ నాయకులు వంసూరు గంగులయ్య విద్యార్థుల సంక్షేమానికి అధ్యాపకులు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన పలు సలహాలు సూచనలు అందించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఎస్.పద్మ, వసతిగృహ నిర్వాహకురాలు సీహెచ్.కళ్యాణి, అధ్యాపకురాలు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కిండంగి ఎంపీపీ పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సభలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, ఎంపీపీ ఎస్.రత్నకుమారి, పంచాయతీ సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి, టీడీపీ నాయకులు డి.విశ్వనాథ్ పాల్గొన్నారు. పాత పాడేరు, గుడివాడ పాఠశాలలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు, మాజీ మంత్రి ఎం.మణికుమారి పాల్గొన్నారు. విద్యార్థులకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. గబ్బంగి పాఠశాలలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ పాల్గొని సంక్షేమ పథకాలను వివరించారు.

సీలేరు: జీకేవీధి మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక జూనియర్ కాలేజీ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, బాలుర గురుకుల పాఠశాల, బాలికల ఆశ్రమ పాఠశాలల్లో నిర్వహించిన పీటీఎం సమావేశానికి సీలేరు ఎస్ఐ యండీ యాసిన్, హోమియో వైద్యాధికారి సృజనారాయ్, ఎంపీటీసీ సభ్యుడు పిల్లా సాంబమూర్తి, కూటమి నాయకులు బొర్రా కృష్ణ, చిటికెల రాము, సన్యాసిరావు, బాలకృష్ణ విష్ణు, కాలేజీ ప్రిన్‌పాల్ వి. శంకరరావు, ప్రధానోపాధ్యాయుడు నాగభూషణం, ప్రిన్స్‌పాల్ బుజ్జిబాబు, ఇన్‌చార్జి హెచ్ఎం నాగశకుంతల, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్లు తిరుపల్లి కోటేశ్వరరావు, ప్రభాష్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శించారు. ధారకొండలోనూ పీటీఎం సమావేశం ఘనంగా జరిగింది.

**చింతపల్లి:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం గిరిజన సంక్షేమశాఖ, ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలు, ఏపీఆర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెగా టీచర్స్, పేరెంట్స్ సమావేశాలను ఘనంగా జరిగాయి. స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాల-1 సమావేశానికి హాజరైన టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మాట్లాడారు. చింతపల్లి బాలిక ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్లు ఆకట్టుకున్నాయి. సైన్స్ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి, ఎంపీవో పీటీవీవీవీ ప్రసాద్, హెచ్ఎం బీఎస్ఎన్‌రాజు, సాగిన రామరాజు పడాల్, పలాసి ప్రసాదరావు, అర్జున్, లక్ష్మణ్ కుమార్, శంకరరావు, ప్రిన్సిపాల్ గోవిందరావు, రామేశ్వరం, హెచ్‌డబ్ల్యూవోలు నూకరత్నం, గణేశ్వరరావు, పసుపులేటి వినాయకరావు, టీడీపీ నేత రీమల ఆనందరావు, ఏఎంసీ డైరెక్టర్లు పెదిరెడ్ల బేతాళుడు, సేవా ఈశ్వరమ్మ, చిన్న, అర్జున్, లక్కోజు నాగభూషణం,రామకృష్ణ పాల్గొన్నారు.

**కొయ్యూరు:** విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ మాజీ చైర్‌పర్సన్ ఎంవీవీ ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల-1, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో జరిపిన కార్యక్రమంలో ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఎంపీడీవో ప్రసాదరావు, ఎంఈవో రాంబాబు, రాజేంద్రపాలెం పీహెచ్‌సీ వైద్యుడు నాయక్, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, రాజేంద్రపాలెం, కొయ్యూరు సర్పంచ్‌లు సింహాచలం, బాలరాజు, జనసేన నేతలు లక్ష్మణరావు, రసూల్, శేషు, బీజేపీ నేత మేడిబోయిన చిన్న, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జి.మాడుగుల : విద్యార్థుల ప్రగతిపై నిరంతరం పర్యవేక్షణ అవసరమని స్థానిక ఎంఈవో బాబురావు పేర్కొన్నారు. మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాలను శుక్రవారం ఆయన గురుకుల, ప్రభుత్వ హైస్కూల్‌లో జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీపీ అప్పలరాజు, సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ షణ్ముఖరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొత్తూరు బాలురు పాఠశాలలో ఇంజినీర్ అధికారి మాణిక్యం పాల్గొని పలు సూచనలు చేశారు. హెచ్ఎం ఎస్.నాగరాజు, ఉపాధ్యాయులు, చైర్‌పర్సన్ రామకృష్ణ ఉన్నారు.

**డుంబ్రిగుడ:** డుంబ్రిగుడ ఏకలవ్య పాఠశాలలో జరిగిన సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కామేశ్వరరావు మాట్లాడారు. పాఠశాల పిన్సిపాల్ మురుగేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసీ కమిటీలు ప్రతినిధి గాసి, తదితరులు పాల్గొన్నారు.

**అనంతగిరి:** మండలంలోని ప్రతి పాఠశాలలో పీటీఎం అట్టహాసంగా నిర్వహించారు. భీం పోల్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో హెచ్ఎం ఉషారాణి ఆధ్వర్యంలో స్పోర్ట్స్, సైన్స్ ఎగ్జిబిషన్, పిరమిడ్, విన్యాసాలు ప్రత్యేక ఆక్షణగా నిలిచాయి. సర్పంచ్, ఎంపీటీసీ సభ్యురాలు భీమ్మలమ్మ, అశోక్, ఈశ్వరరావు, పాల్గొన్నారు. శివలింగపురంలో జరిగిన కార్యక్రమంలోని గాలి నరేంద్ర పాల్గొన్నారు.

**పెదబయలు:** సీతగుంట ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-1లో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ త్రినాధరావు నాయుడు, ఎంఈవోలు కృష్ణమూర్తి, పుష్పజోసెఫ్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు అందించారు. పర్రెడా పంచాయితీ పెద్దాపుట్టు మోడల్ ప్రైమరీ పాఠశాలలో హెచ్ఎం జానకమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్ఐ కొల్లి రమణ హాజరయ్యారు. బాలుర -1 పాఠశాలలో గైడ్ టీచర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసినా వేస్ట్ టూ వండర్ కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**గూడెంకొత్తవీధి:** జర్రెల ఆశ్రమ పాఠశాల తల్లిదండ్రుల సమావేశానికి ఎంపీపీ బోయిన కుమారి హాజరై మాట్లాడారు. కస్తూర్బా పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఎస్ఐ సురేశ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఉప తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ, హెచ్ఎం సింహాచలం, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు గసాడి పద్మనాభం, కూటమి నాయకుడు అడపా సత్తిబాబు పాల్గొన్నారు.



జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న డీఎస్పీ షహబాజ్ అహమ్మద్



నుర్మతి పాఠశాలలో మాట్లాడుతున్న డీడీ పరిమళ



వ్యర్థాలతో తయారు చేసిన వస్తువులను తిలకిస్తున్న పెదబయలు తహసీల్దార్, ఎంఈవోలు




జీకే వీధిలో మాట్లాడుతున్న ఎంపీపీ



ముంచంగిపుట్టులో..

### యాక్షన్ ప్లాన్ తప్పని సరి: డీడీ పరిమళ

**జి.మాడుగుల :** పదో తరగతి విద్యార్థులకు యాక్షన్ ప్లాన్ తప్పని సరిగా పాటించాలని ఏటీడబ్ల్యూవో డీడీ పరిమళ ఆదేశించారు. ఏటీడబ్ల్యూవో నాగశిరిష కలిసి శుక్రవారం నుర్మతి బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన పీటీఎం సమావేశంలో ఆమె పాల్గొన్నారు. వసతి గృహాలను పరిశీలించారు. మరుగు దొడ్లు, పాఠశాల అవరణం తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఎంపీపీ అప్పలరాజు, సర్పంచ్ సూరిబాబు పాల్గొన్నారు.

**ముంచంగిపుట్టు:** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది పీటీఎం 3.0 అని ఎంఈవో కె.కృష్ణమూర్తి అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల-1 లో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు సన్మానించి, జ్ఞాపికలుగా మొక్కలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో విమలకుమారి, హెచ్ఎం పి.మహేంద్ర, ఉపాధ్యాయులు ఆర్.చంద్రశేఖర్, బి.శంకర్‌రావు, కె.ఆదినారాయణ, సీహెచ్.ధనుర్జయ్, పి.గిరీష్‌బాబు, ఎస్.నారాయణ, టి.చిన్న కొండబాబు, కె.రాజారావు, కె.కళ్యాణ్, కె.గంగాభవాని పాల్గొన్నారు.



భీంపోల్ పాఠశాలలోని విద్యార్థినులు విన్యాసాలు చేస్తున్న దృశ్యం



సర్వేపల్లి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ నేత ఎంవీవీ ప్రసాద్



చింతపల్లి ఆశ్రమ పాఠశాలలో బాలికల పిరమిడ్ల ప్రదర్శన

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయానికి దోహదం

**» ఐటీడీఏ పీవో శ్రీపూజ**




ఫొటోఫ్రేంలో ఐటీడీఏ పీవో శ్రీపూజ, హెచ్ఎం, ఏటీడబ్ల్యూవో తదితరులు

అరకులోయ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యారంగంలో సంస్కరణల్లో భాగంగా విద్యార్థులు-తల్లిదండ్రుల మధ్య సమన్వయం కోసం ఆత్మీయ సమావేశాలు దోహదపడతాయని ఐటీడీఏ పీవో శ్రీపూజ అన్నారు. శుక్రవారం రవ్వలగుడ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో పీటీఎం సమావేశం హెచ్ఎం తెలగంజి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో శ్రీపూజ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కాసేపు మాట్లాడారు. విద్యార్థుల ప్రగతిని వారినే అడిగితెలుసుకున్నారు. విద్యార్థుల తల్లి దండ్రులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణం సంబంధిత పాఠశాలల హెచ్ఎం, వార్డెన్‌లు చొరవ తీసుకొని సమీప ఆసుపత్రికి చూపించి వైద్య సేవలందించాలని ఆదేశించారు. పూర్వవిద్యార్థులు న్యాయవాది బుజ్జి, మహిళాడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్నాసి చలపతిరావు, సామాజిక కార్యకర్త చట్టు మోహన్‌ను ఈసందర్భంగా పీవో సత్కరించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటోస్టాండ్ వద్ద పీవో, హెచ్ఎం, ఎటీడబ్ల్యూవో వెంకటరమణ, తదితరులు ఫొటోలు దిగారు. విద్యార్థుల పిరమిడ్ ఆకృతిలో చేసిన విన్యాసాలు అలరించాయి. పాఠశాల వేదిక పైకప్పు కోసం నిధులు సమకూర్చుతానని సామాజిక కార్యకర్త చట్టుమోహన్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో భారతీరత్నం, జడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోష్ని, సీఐ హిమగిరి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కుర్ని మోహనరావు, హెచ్‌డబ్ల్యూవో జి.రామూర్తి, పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే



వైద్య కళాశాల సిబ్బందితో తొలి ఏడాది వైద్య విద్యార్థులు

పాడేరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీలో శుక్రవారం ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈఏడాది ఎంబీబీఎస్‌లో చేరిన 50 మంది విద్యార్థులతో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు నైతిక విలువలు పాటించాలని అదనపు వైద్యసంచాలకురాలు సంధ్యారాణి ఈసందర్భంగా సూచించారు. అలాగే తొలి ఏడాది విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య విద్యకు సంబంధించిన అంశాలను మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హేమలతదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పాపారత్నం, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ టి.నరసింగరావు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో విధిగా మెనూ పాటించాలి: పీవో



విద్యార్థినులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో శ్రీపూజ

చింతపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో విధిగా మెనూ పాటించాలని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, ఇన్‌చార్జి జేసీ తిరుమణి శ్రీపూజ ఆదేశించారు. శుక్రవారం రాత్రి మండలంలోని వంగసార ఆశ్రమ పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహం, పాఠశాల, వంటగది పరిసరాలు, నిలువల గదిని పరిశీలించారు. కూరగాయలు, గుడ్లు నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థినులతో కలిసి ఐటీడీఏ పీవో రాత్రి భోజనం చేశారు. భోజనాలపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. రాత్రి స్టడీలో పాల్గొని విద్యార్థినుల విద్యా ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్‌తో మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన, నాణ్యత కలిగిన భోజనాలు పెట్టాలన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్, హెచ్‌డబ్ల్యూవోలు అందుబాటులో ఉండాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పదోతరగతి విద్యార్థినులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాత్రి ఐటీడీఏ పీవో పాఠశాలలో విద్యార్థినుల గదిలోనే బస చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పలాసి ప్రసాదరావు, డిప్యూటీ వార్డెన్ ఇందిర పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం



ఏపీఆర్ బాలికల కళాశాలలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐసీడీఎస్ పీడీ ఝాన్సీబాయి

పాడేరురూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహ రహిత జిల్లాగా ఏఎస్ఆర్ చేయడమే లక్ష్యమని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి సీహెచ్.ఝాన్సీబాయి అన్నారు. స్థానిక ఏపీఆర్ బాలికల కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాల్య వివాహ రహిత భారత్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు. అనంతరం బాల్య వివాహాలు జరగకుండా చూస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీడీపీవో శారద దేవి, మిషన్ వాత్సల్యప్రొటెక్షన్ అధికారి కె.రాజశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

## వీఆర్ఏలకు పే స్కేల్ వేతనం చెల్లించాలి: సీఐటీయూ



ఐటీడీఏ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వీఆర్ఏలు

పాడేరురూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వీఆర్ఏలకు పే స్కేల్ వేతనం చెల్లించాలని డి మాండ్ చేస్తూ శుక్రవారం సం ఘం జిల్లా అధ్యక్షుడు కొండబాబు అధ్యక్షతన ఐటీడీఏ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వీఆర్ఏలు గ్రామాల్లో ప్రజలకు ఎన్నో సేవలను అందిస్తున్నారన్నారు. వారిని గుర్తించి వీఆర్ఏలకు సీనియారిటీ ప్రకారం పదోన్నతలు కల్పించాలని, పే స్కేల్ వేతనం చెల్లించాలని, నామినీ వీఆర్ఏలను ఉద్యోగులుగా గుర్తించాలనే తదితర డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు శేఖర్, త్రినాద్, మహేష్, అప్పారావుతో పాటు డివిజన్ పరిధిలోని వీఆర్ఏలు పాల్గొన్నారు.

## 11, 12న సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశాలు

పాడేరురూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సీపీఐ అల్లూరి జిల్లా సమితి కౌన్సిల్ సమావేశాలను ఈ నెల 11, 12వ తేదీలలో పాడేరులో నిర్వహించనున్నామని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ తెలిపారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జేవీ సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర సమితి సభ్యులు బాలంపల్లి వెంకటరమణ హాజరుకానున్నారన్నారు. జిల్లాలోని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## క్రీడాకారులకు చేయూత



ఆర్చరీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరురూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో ప్రతిభ చూపాలని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన అంతర్రాష్ట్ర సీనియర్ ఆర్చరీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. సహాయ కలెక్టర్ సాహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏవోబీలో ఉద్రిక్త వాతావరణం



సీలేరులో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ యాసిన్

సీలేరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జీకేవీధి మండలం సీలేరులో శుక్రవారం రాత్రి పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టుల పీఎల్‌జీఏ వారోత్సవాలు, రెండు రోజుల క్రితం ఛత్తీస్‌గడ్‌లో ఎదురు కాల్పులు జరిగిన సంఘటనతోపాటు తాజాగా వికల్ప్ పేరుతో మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. అలాగే, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, అతని భార్య రాజేతో సహా 13 మందిని పట్టుకుని హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారని, దీనిపైప్రతీకారం తీర్చుకుంటామని ఆ లేఖలో పేర్కొన్నారు. దీంతో ఏవోబీలో పోలీస్‌స్టేషన్లను మరింత అప్రమత్తం చేశారు. ఎస్ఐ యాసిన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఐటీఐ కూడలి వద్ద సరిహద్దు ప్రాంతాల మీదుగా వచ్చే పోయే వాహనాలను, కొత్త వ్యక్తులను, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

# సేంద్రియ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్

**» ఐఐఎంఆర్ శాస్త్రవేత్త డాక్టర్ రఫీ**

చింతపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ రైతులు పండించిన సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు ఉందని హైదరాబాద్ అంతర్జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ(ఐఐఎంఆర్) శాస్త్రవేత్త డాక్టర్ రఫీ అన్నారు. శుక్రవారం మండలంలోని రాజుపాకలు గ్రామంలో లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్స్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ(ఎఫ్‌పీవో)లో చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, ఎగుమతులపై గిరిజన రైతులకు శిక్షణ అందజేశారు.. ఈకార్యక్రమానికి హాజరైన శాస్త్రవేత్త మాట్లాడుతూ ఐఐఎంఆర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో సేవలందిస్తుందన్నారు. ఉమ్మడి విశాఖజిల్లాలో ఏడు రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు సేవలందిస్తున్నామన్నారు. రైతు ఉత్పత్తిదారు సంఘాలను ఐఐఎంఆర్ ప్రోత్సహిస్తుందన్నారు.గిరిజన ప్రాంతంలో ఆదివాసీ రైతులు పండిస్తున్న చిరుధాన్యాలు, కాఫీ, మిరియాలు, పసుపు, అల్లం పంటలను విలువలు జోడించి మార్కెటింగ్ చేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో ఐఐఎంఆర్ ప్రతినిధి రాజేశ్, లంబసింగి ఎఫ్‌పీవో డైరెక్టర్లు ఇందిర, సరోజ, హుకుంపేట, పాడేరు, జి.మాడుగుల ఎఫ్‌పీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.



పనస, అనాస ఉత్పత్తులతో పచ్చళ్ల తయారీపై శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్త రఫీ

### సేంద్రియ సేద్యంపై వర్క్‌షాపు

పాడేరురూరల్: సేంద్రియ వ్యవసాయ పద్దతులకు దోహదపడే వర్క్‌షాపులను గిరి రైతులు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి, ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ అన్నారు. పురుగుల మందుల సూత్రీకరణ సాంకేతిక సంస్థ హర్యానా వారి సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకలు అభివృద్ధి సహకార సమాఖ్య గుంటూరు వారి ఆధ్వర్యంలో శుక్రవారం పాడేరులో నిర్వహించిన వర్క్‌షాపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ జేసీ శ్రీపూజ సేంద్రీయ ఎరువులు, కీటకాలను నిరోధించే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్‌జిడీసీ ఎఫ్ఎల్ ఎండీ డాక్టర్.అమరేంద్ర కుమార్, జిల్లా డీహెచ్‌వో డాక్టర్.జయరాజు, గొర్రెల సహకార సంఘాల చైర్మన్‌లు గంట శ్రీరామ్, మాన్యాల కృష్ణ, ఏడీ డాక్టర్.రాజశేఖర్, డాక్టర్.వేణుమాదవ్, డాక్టర్.కిశోర్, డాక్టర్.రాజీవ్ కిశోర్, పశువైద్య సహాయక అధికారి కె.సురేష్, మధుకర్, వాసన సంస్థ ప్రతినిధులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, 450 మంది రైతులు పాల్గొన్నారు.




వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి

**చింతపల్లి:** భూసారం పరిరక్షించుకునేందుకు రైతులు సేంద్రీయ పద్ధతిలో పంటలు సాగు చేసుకోవాలని మృత్తికశాస్త్ర విభాగం శాస్త్రవేత్త పి.జోగారావు అన్నారు. శుక్రవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక మందులు, ఎరువులు పిచికారీతో భూమిలోని సూక్ష్మజీవివుల చర్య తగ్గుతోందన్నారు. ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతలపూడిలోని అంగన్‌వాడీ కేంద్రం మార్పు

కొయ్యూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) శిథిల స్థితికి చేరిన చింతలపూడి అంగన్‌వాడీ కేంద్రాన్ని అద్దె ఇంట్లోకి మార్చారు. ఈ భవనం దయనీయ స్థితిపై 'ఆంధ్రజ్యోతి'లో బుధవారం ప్రచురించిన కథనంపై సీడీపీవో దయామణి స్పందించారు. దీంతో గురువారం సూపర్‌వైజర్లను చింతలపూడి పంపించారు. అద్దె ప్రాతిపదికన గ్రామంలో ఇల్లును తీసుకుని ఆగమేఘాలమీద మార్చారు.

## రచ్చబండ నిర్మాణానికి శంకుస్థాపన

ముంచంగిపుట్టు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దారెల పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లో దసలవారీగా మౌలికసదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని సర్పంచ్ పి.పాండురంగస్వామి అన్నారు. శుక్రవారం ఆయన డింబుగూడలో రచ్చబండ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, పీసా కార్యదర్శి సాధురం, పీసా ఉపాధ్యాక్షుడు సిద్ధూ, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాకు విశేష స్పందన

▸ 225 మంది హాజరు.. 75 మంది ఎంపిక


ఉద్యోగ నియామక పత్రాలతో నిరుద్యోగులు

నర్సీపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకి విశేష స్పందన లభించింది. శుక్రవారం 11 బహుళజాతి కంపెనీలు జాబ్‌మేళాకి హాజరయ్యాయి. 225 మంది నిరుద్యోగ యువతీ, యువకులు హాజరు కాగా ఇంటర్వ్యూలు చేసి 75 మంది ఉద్యోగాలకు ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి గోవిందరావు, కళాశాల ఇన్‌చార్జి చక్రవర్తి, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## భూసారంపై అవగాహన సదస్సు

మాకవరపాలెం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లచ్చన్నపాలెంలో శుక్రవారం నేల ఆరోగ్యంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి అప్పారావు మాట్లాడుతూ డిసెంబరు 5వ తేదీన ప్రపంచ మృతిక దినోత్సవం పురస్కరించుకొని భవిష్యత్తులో తరాలకు ఆరోగ్యవంతంమైన నేలను అందించాలంటే నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతల రాంబాబు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సోషల్ ఆడిట్‌పై గ్రామసభ

గొలుగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్‌పై శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. అమ్మపేట గ్రామ సభలో సోషల్ ఆడిట్ డీఆర్‌పీ రమణబాబు మాట్లాడుతూ ఉపాధి పథకంలో సోషల్ ఆడిట్‌పై ప్రజలు అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు.

## పంపిణీకి సిద్ధంగా మినుము , పెసర విత్తనాలు

మాకవరపాలెం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలో రైతు సేవా కేంద్రాల్లో అపరాల సాగుకు మినుములు, పెసర విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి డి.అప్పారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ రెండు టన్నుల మినుములు, ఒక టన్ను పెసలు రైతు సేవా కేంద్రాల్లో ఉన్నాయన్నారు. కావాలసిన రైతుల 50 రాయితీపై వీటిని పొందవచ్చునన్నారు.

## 'క్రీడలలో మండలానికి గుర్తింపు తేవాలి'

నాతవరం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : క్రీడలలో మండలానికి గుర్తింపు తీసుకురావాలని తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యానారాయణ కోరారు. నాతవరంలో పోలీసులు ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకప్పుడు నాతవరం క్రీడకారులు బ్యాడ్మింటన్‌లో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారన్నారు. ఎస్ఐ తారకేశ్వరరావు మాట్లాడుతూ ఇకపై ప్రతిరోజూ ఈ గ్రౌండ్‌లో వాలీబాల్, లాంగ్‌జంప్, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించి, క్రీడాకారులకు తర్ఫీదు ఇస్తామని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కోండ్రు మరిడియ్య, వైసీపీ మేధావుల విభాగం మండల అధ్యక్షుడు పైల పోతురాజు, బంగారు సూరిబాబు, పైల సూరిబాబు, హైస్కూల్ చైర్మన్ చిటికెల శ్రీనివాసు, శెట్టి నానాజీ పాల్గొన్నారు.

## 24 గంటల్లో రైతు ఖాతాలకు ధాన్యం సొమ్ము

▸ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి


రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు, కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్

కె.కోటపాడు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి):కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యానికి ప్రభుత్వం 24 గంటలలోనే రైతుల ఖాతాకు జమ చేస్తుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని ఏ. కోడూరు రైతు సేవా కేంద్రంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు వేరుశెనగ, మినుములు, పెసలు విత్తనాలను రైతులకు అందజేశారు. రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, టీడీపీ మండల అధ్యక్షులు రొంగలి మహేష్, వ్యవసాయ సహయ సంచాలకులు రవీంద్రనాథ్, సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, ఎంపీటీసీ లెక్కల మల్లేశ్వర రావు, ఎంపీడీవో సాంబశివరావు,తహసీల్దార్ భుజంగరావు, మండల వ్యవసాయాధికారి సోమశేఖర్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ' చెరకు రైతుల బకాయిల సంగతి తేల్చండి'


అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి

చోడవరం, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసిన రైతుల బకాయిలు చెల్లించడంతో పాటు, ఫ్యాక్టరీ భవితవ్యంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక అంబేడ్కర్ భవనంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో అప్పలరాజు మాట్లాడారు. రైతులను, కార్మికులను ఆదుకోవడానికి వెంటనే రూ. 32 కోట్లు నిధులు విడుదలచే యాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతు కూలీ సంఘం అధ్యక్షుడు కోన మోహనరావు గోవాడ ఫ్యాక్టరీని మూసివేయడం దారుణమన్నారు. షుగర్స్ కార్మిక సంఘం నాయకులు శరగడం రామునాయుడు, సీపీఎం నాయకులు ఎస్.వీ. నాయుడు, బీజేపీ నేత వెంకయ్యదొర, అప్పలరాజు తదతరులు ఉన్నారు.

## నత్తల బెడదపై పరిశీలన

బుచ్చెయ్యపేట డిసెంబరు 5(ఆంధ్ర జ్యోతి): నత్తల బెడద అధికంగా పొలాలను అనకాపల్లి ఉద్యాన శాఖ అధికారిణి వి.లావణ్య, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎన్. కిశోర్ కుమార్, పి. బాబు పరిశీలించారు. కొండపాలెం, కెపిఅగ్రహారం, ఐతంపూడిలోని పొలాలను, చెరకు, సరుగుడు తోటలను, పండ్ల మొక్కల తోటలను పరిశీలించి పలు జాగ్రత్తలు తెలిపారు. సర్పంచ్‌లు ముచ్చకర్ల భవాని, గోపిశెట్టి శ్రీనివాసరావు, నాయకులు వెంకటస్వామినాయుడు, ఎస్‌కె బాబుజీ తదితరులు పాల్గొన్నారు.


కొత్తూరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు


తెనుగుపూడి పాఠశాలలోని కార్యక్రమానికి వస్తున్న ఎమ్మెల్యే బండారు


బాల్యవివాహాల నిరోధంపై ప్రతిజ్ఞచేస్తున్న కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, తదితరులు

# విద్యా రంగానికి పెద్దపీట

▸ ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు

▸ ఉత్సాహంగా మెగా పేరెంట్ టీచర్ మీట్

చోడవరం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని స్థానిక ఎమ్మెల్యే కేఎస్ ఎన్ ఎస్ రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక కొత్తూరు బాలికల హైస్కూల్, జడ్పీ హైస్కూల్స్‌లో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. వైసీపీ హయాంలో ప్రయోగాల పేరుతో పాఠశాలలను మూసివేస్తే, నేడు డీఎస్సీ నియామకాలతో కొత్త ఉపాధ్యాయులను తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, ఇన్‌చార్జి ఎం పీడీవో శాంతారావు, ఎంఈవోలు పాండురంగారావు, సింహాచలం, టీడీపీ నాయకులు గూనూరు మల్లునాయుడు, పెదబాబు, పీఏసీ ఎస్ పర్సన్ ఇన్‌చార్జి మూలినాయుడు, ఎర్రంశెట్టి చిన్న, సకురు కోటేశ్వరరావు, దేవరపల్లి వెంకట అప్పారావు, ఎలకామల్లిబాబు, పప్పు శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ చైర్మన్ గుమ్మాల సత్య, హెచ్ ఎం ఐ.వి. రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో కళాశాలల్లో పీటీఎం సమావేశాలు పండగ వాతావరణంలో నిర్వహించారు.

**బుచ్చెయ్యపేట:** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దాలని ఎమ్మెల్యే ఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. వడ్డాది శ్రీ కేపీడీ జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువుకోవాలన్నారు. వడ్డాది పాఠశాలను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. హెచ్‌ఎం ప్రసన్న కళ, స్కూల్ ప్రగతిని వివరించారు. విద్యార్థుల ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎంపీ చైర్మన్ కోవెల వెంకట రమణ, సర్పంచ్ కోరుకొండ లీలావతి, ఎంపీడీవో శివప్రసాద్ నారాయణరావు, ఎంఈఓలు పి గీత, బుద్ధ కాశీ, ఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### వంట షెడ్ నిర్మాణానికి హామీ

ఎమ్మెల్యే రాజుకు మధ్యాహ్న భోజన కార్మికులు కలసి వినతి పత్రం అందించారు. వంటలు ఇరు బయట చేయాల్సి రావడంతో ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని తెలిపారు. వంట షెడ్ నిర్మించాలని కోరారు. స్పందించిన ఎమెల్యే రాజు షెడ్డు నిర్మాణం చేపడతామని వారికి హామీ ఇచ్చారు.

### బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి: ఎమ్మెల్యే బండారు

కె.కోటపాడు: బాలికలు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని మాడుగుల ఎ మ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని గొల్లలపాలెం కేజీబీవీ పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పాఠశాలలో ప్రవేశ పెట్టిన వృత్తి విద్యా కోర్సులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకు ముందు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్, బుక్స్, సైన్స్ ఎగ్జిబిషన్‌లను తిలకించారు. మండలంలో ఉన్న ప్రాథమిక హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు. సమావేశం అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఎమ్మెల్యే బండారుభోజనం చేశారు.మాడుగుల నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఆశాదేవి, ఎంపీడీవో సాంబశివరావు, తహసీల్దార్ భుజంగరావు,ఎంఈఓలు కె. సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్, కేజీబీవీ ప్రిన్సిపాల్ చిన్నమ్మలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి. సుధాకర్, హైస్కూల్ హెచ్‌ఎం పద్మావతి, కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేశ్, నాయకులు డోకల నరసింహమూర్తి, కన్నూరు సూర్యనారాయణ, బత్తి వెంకటరమణ, సబ్బవరపు రామునాయుడు, జూరెడ్డి రాము, బండారు ముత్యాలనాయుడు, కశిరెడ్డి అప్పలనాయుడు, దాడి ఎరుకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

### పిల్లల విద్యాభివృద్ధే తల్లిదండ్రులకు ఆస్తి: వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్

మాడుగుల రూరల్: పిల్లల విద్యాభివృద్ధి, వారు ఉద్యోగ, ఉన్నత స్థానాలను అధిరోహించడమే తల్లిదండ్రులకు నిజమైన ఆస్తి అని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ అన్నారు. శుక్రవారం మాడుగుల జడ్పీ హైస్కూల్‌లో జరిగిన పీటీఎంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా విద్యార్థులు తయారు చేసిన పలు వివిధ అంశాలపై ఎగ్జిబిషన్ పరిశీలించారు. ఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, ఎంపీపీ రాజారామ్, సర్పంచ్ కళావతి, సన్యాసిరావు, పుప్పాల లక్ష్మీనారాయణ, రమేష్, దంగేటి సూర్యారావు, శ్రీనాధు శ్రీనివాసు, ఎంఈవోలు ఈశ్వరమ్మ, దేముడమ్మ, హెచ్‌ఎం ముత్యాలనాయుడు, కమిటీ చైర్మన్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు. తాటిపర్తి ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్లో జరిగిన పీటీఎంలో ఎంపీడీవో కొంకి అప్పారావు, అలాగే పలు పాఠశాలల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**రావికమతం:** కొత్తకోట పెద్ద బడి, జూనియర్ కళాశాలల్లో పీటీఎం సమావేశాలు జరిగాయి.తెలుగు మహిళ నియోజక వర్గ అధ్యక్షురాలు కోట నీలవేణి పాల్గొన్నారు. విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. టి.అర్జాపురం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండనాయుడు పాల్గొన్నారు. గుడ్డిప పాఠశాలలో ఎంపీటీసీ సభ్యుడు గంజి సూర్యనారాయణ, రావికమతం బాలికల హైస్కూల్‌లో మండల ప్రత్యేక అధికారి సుజాత, రావిమతం బాలుర హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమాల్లో ఆ గ్రామ ఉప సర్పంచ్ గంజిమోదునాయుడు, టీడీపీ నాయకులు వేపాడ నాగేశ్వరావు పాల్గొన్నారు.

**రోలుగుంట:** రోలుగుంట పాఠశాలలో నిర్వహించిన పీటీఎం సమావేశంలో మండల ప్రత్యేకాధికారిణి నాగలక్ష్మి, ఎంపీడీఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. హెచ్‌ఎం శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు. కేజీబీవీలో ఎస్‌ఓ తులసీ ఆధ్వర్యంలో ఘనంగా ఈకార్యక్రమం నిర్వహించారు.

**చీడికాడ:** విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ఎల్ఎస్ఎల్ రిటైర్డ్ హైస్కూల్ హెచ్‌ఎం చలుగు జగన్నాథంనాయుడు కోరారు. కోనాం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో జరిగిన పీటీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మహిళా ఉద్యోగులు, పిల్లల తల్లులు వేసిన థింసా నృత్యం ఆకట్టుకుంది. బాల్యవివాహల నిరోధానికి ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ చలుగు ఈశ్వరమ్మ, ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్, కక్కి ఎంపీటీసీ గంగరాజు, ఉపాధ్యాయులు వి.వరహాలు, లక్ష్మినాయుడు, మహిళ పోలీస్ ఆర్.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**దేవరాపల్లి:** విద్యార్థుల్లో పరివర్తన చేకూరేలా వారిని తీర్చిదిద్దాలని అవసరమని ఎమ్మెల్యే బండారు.సత్యన్నారాయణమూర్తి అన్నారు. మండలంలోని తెనుగుపూడిగురుకుల కళాశాల, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో మెగా పీటీఎం 3.0 కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. తెనుగుపూడిలో రాష్ట్ర స్థాయి ఆటల పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులను ఈసందర్భంగా అభినందించారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, జలాశయ చైర్మన్ పాత్రునాయుడు, సర్పంచ్ పెంటమ్మ, పాల్గొన్నారు.

**మాడుగుల:** మాడుగులలోని ఎంపీపీ పాఠశాల (గెడ్డబడి)లో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, సూర్యనారాయణ సమావేశం నిర్వహించారు జడ్పీ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో ఈ వేడుకలు జరిగాయి. ఎంఈవో దేముడమ్మ, సర్పంచ్ యడ్ల కళావతి, ఎంపీపీ రాజారాం, రాష్ట్ర కొప్పుల వె లమ చైర్మన్ పీవీజీ కుమార్, ఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, ఆయా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్లు, ఉ పాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు. కొన్నిచోట్ల ఉదయం 9గంటల నుంచి ఒంటి గంటన్నర వరకు సమావేశం నిర్వహించడంపై పలువురు అసహనం వ్యక్తంచేశారు.

## ఏరియా ఆస్పత్రి ఆవరణలో క్యాంటీన్ ప్రారంభం


క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రాంతీయ ఆస్పత్రి ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసి అమృత మహిళా క్యాంటీన్‌ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు ప్రారంభించారు. కేఎల్‌పురం గ్రామానికి చెందిన ఓం సాయి డ్వాక్రా గ్రూపు సభ్యురాలు పైల రాజ్యలక్ష్మికి క్యాంటీన్ మంజూరు చేశారు. శుక్రవారం చింతకాయల పద్మావతి క్యాంటీన్‌లో చిత్ర పటాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు పొంగించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు ప్రభుత్వం భోజనం పెడుతుందని, వారికి సహాయంగా వెంట వచ్చే బంధువులు అల్పాహారం, టీ, కాఫీకి బయటకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. వారికి తక్కువ ధరకు నాణ్యమైన ఆహారం అందివ్వాలనే ఉద్దేశంతో రూ.7.5 లక్షలతో క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లాంటి రద్దీ ప్రదేశాలలో అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాట చేస్తామని తెలిపారు. ఏరియా ఆస్పత్రి డాక్టర్స్ క్వాటర్స్ ఆవరణలో రూ.3.5 కోట్లతో 30 పడకలతో నిరీక్షణ ప్రాంగణం ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యుత్ ఆదా కోసం ఆస్పత్రిలో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ రూ.67లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఓపీ రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆరు ఓపీ కౌంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ, సూరింటెండెంట్ డాక్టర్ సుధాశారద పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు


ట్రాఫిక్ నిబంధనలను మైక్‌లో ప్రచారం చేయిస్తున్న సీఐ గఫూర్

నర్సీపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎస్‌కే గఫూర్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన ప్రజలకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్‌కి అంతరాయం కల్గించే విధంగా రోడ్లు మీద వాహనాలు నిలపరాదన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఉదయం 6 నుండి రాత్రి 9 గంటలు వరకు భారీ వాహనాలను పట్టణంలోకి ప్రవేశం లేదన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సైలెన్సర్లు మార్పులు చేసి పెద్ద పెద్ద శబ్దాలు చేయడం నిషిద్ధమన్నారు. తోపుడు బండ్లు యజమానులు రోడ్లు మీద విక్రయాలు చేయకూడదన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా అమలు చేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు.

## ఘనంగా మెగా పీటీఎం 3.0 సమావేశాలు


పాతకృష్ణాదేవిపేట పాఠశాలలో ఆర్‌వోప్లాంట్‌కు రూ.20వేలు నగదు అందిస్తున్న అప్పన దొరబాబు


మాకవరపాలెం జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భారతిశ్రీ


నాతవరం ప్రాథమిక పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సత్యశ్రీనివాసు

నర్సీపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీలో మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారిని పి.జయంతి, ఎంఈవో తలుపులు పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(తురకబడి)లో హెచ్‌ఎం అల్లు అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్స్ మీటింగ్‌కి చింతకాయల పద్మావతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే బలిఘట్టం జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌లో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి వెలగా నారాయణరావు కంప్యూటర్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ గవిరెడ్డి రమణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ జరిగింది. ప్రిన్సిపాల్ బీవీ పద్మావతి, అధ్యాపకులు శర్మ పాల్గొన్నారు.

**కృష్ణాదేవిపేట:** చదువుల్లో విద్యార్థులు రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని జనసేన నాయకుడు అప్పన దొరబాబు అన్నారు. శుక్రవారం పాతకృష్ణాదేవిపేటలో మెగా పీటీఎంలో ఆయన మాట్లాడారు. అనంతరం పాఠశాలలో మూలకు చేరిన ఆర్‌వో ప్లాంట్ మరమ్మతులకు రూ.20వేలు నగదు ఉపసర్పంచ్ దుంపలపూడి సహదేముడుకి అందించారు. అలాగే పాఠశాలకు జారుడుబల్ల, ఇతర ఆటవస్తువులను సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఏఎల్‌పురం, చోద్యం, నాగాపురం, కొంగసింగి తదితర గ్రామాల్లో పీటీఎంల్లో తల్లులకు విద్యార్థులు పాదపూజలు చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవో కృష్ణప్రసాద్, ఎస్ఐ.రుషికేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీహరి, ఎంపీటీసీ సభ్యుడు రుత్తల రామకృష్ణ, జనసేన నాయకులు లంక సత్యనారాయణ, దుంపలపూడి సహదేముడు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**మాకవరపాలెం:** మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలు, హైస్కూళ్ళు, జూనియర్ కాలేజీల్లో శుక్రవారం పీటీఎం 3.0 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ భారతిశ్రీ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే సదుపాయాలతో పాటు వారికి ఉపాధ్యాయులు ఎటువంటి బోధన చేస్తున్నారో వివరించారు. అనంతరం మాకవరపాలెం, బూరుగుపాలెం, జి.కోడూరు హైస్కూళ్ళు, కస్తూర్బా విద్యాలయాల్లో పీటీఎం సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.వెంకటరమణ, మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము, అధ్యాపకులు, హెచ్‌ఎంలు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**నాతవరం:** మండలంలో శుక్రవారం వివిధ ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ వేడుకలు పండగలా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యశ్రీనివాసు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు వస్తున్నాయన్నారు. తాండవ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ పోస్టులను కూటమి ప్రభుత్వం భర్తీ చేయడంతో ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతున్నాయన్నారు. డి.యర్రవరం హైస్కూల్‌లో సర్పంచ్ సత్యవతి బాలికలతో కలిసి భోజనం చేశారు. ఈ మెగా పేరెంట్స్ వేడుకలలో ఎంఈఓ వరహాలబాబు, రాజకీయ పార్టీల నాయకులు పైల పోతురాజు, ఎన్. విజయ్‌కుమార్, పారుపల్లి దాసు, పైల సూరిబాబు, అప్పలనర్సగొలగాని రాణి, హెచ్‌ఎంలు కె.సత్యనారాయణ మృదుభాషిణి, రెడ్డి వరహాలబాబు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవం


కలుసుకున్న నర్సీపట్నం జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు

నర్సీపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో పదో తరగతి, ఇంటర్ చదువుకున్న 1971-77 బ్యాచ్ పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పెదబొడ్డేపల్లిలో పూర్వ విద్యార్థులంతా కలిసి 5వ ఆత్మీయ సమావేశం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎల్ఎన్ దీక్షితులు, పీవీరమణారావు, హరేంద్రనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృభూమిని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను, గురువులను విస్మరించ కూడదన్నారు. చిన్న నాటి జ్ఞాపాలు, గురువులతో తమ అనుభవాలను గుర్తు చేసుకొని మధురానుభూతిని పొందారు. చదువు చెప్పిన గురువులను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వీ సత్యనారాయణ, ఎస్‌పీపీ రాజు, బీవీ రామయ్య, కాళిదాసు, కామేశ్వరి పాల్గొన్నారు.

## టీడీపీలోకి 200 మంది వైసీపీ కార్యకర్తలు


టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులతో ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు

రావికమతం,డిసెంబరు5,(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు అన్నారు. మండలంలోని చినపాచిల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో రూ.11 లక్షలతో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ఆయన శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈ గ్రామ మహిళల అభ్యర్థన మేరకు కల్యాణ మండపం, మరో రూ.25 లక్షలతో అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత వైసీపీ హయాంలో గ్రామ టీడీపీ కార్యకర్తలపైబనాయించిన కేసులు ఎత్తి వేయిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

చినపాచిల, మత్స్యపురంలకు చెందిన 200 మంది వైసీపీని వీడి ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు సమక్షంలో టీడీపీలో చేరారు. వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సాసుబిల్లి నల్లప్పనాయుడు, సత్యనారాయణ(బుజ్జి), జగ్గారావు, నల్లప్పనాయుడు, కరెడ్ల సత్యనారాయణ తదితర 200 మందికి ఎమ్మెల్యే రాజు టీడీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షుడు కోమటి శంకరావు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండనాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, చిన పాచిల సర్పంచ్ కోమటి రామలక్ష్మి, ఎంపీటీసీ ముచ్చకర్ల గంగాభవానీ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోన పరదేశినాయుడు, రౌతుసత్యనారాయణ, రాజారావు, చుక్కల రాము పాల్గొన్నారు.

## 'బాల్య వివాహాలు వద్దు'

చోడవరం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్టు తెలిస్తే, వెంటనే తమకు సమాచారం అందించి సహకారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.శాంతిప్రియ విజ్ఞప్తి చేశారు. స్థానిక సెక్టారు పరిధిలోని జన్నవరం ఎంపీపీ స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులు, వారి త ల్లులతో సమావేశం నిర్వహించారు. ఆడపిల్లలను చదివించాలని, వారికి చదువుకు దూరం చేయవద్దని కోరారు. ఈ సందర్భంగా మహిళలతో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

## 104 సేవలపై తనిఖీ

రావికమతం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో 104 వాహనం ద్వారా వైద్య సేవలపై భవ్య సంస్థ మేనేజరు వంశి, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్తకోటలో ఈ మేరకు పరిశీలన చేశారు. 104 సిబ్బంది పనితీరును కొత్తకోట పీహెచ్‌సీ వైద్యాధికారిణి సురేఖను అడిగి తెలుకున్నారు. ఎటువంటి మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

## భూసార పరీక్షలు తప్పనిసరి

రావికమతం,డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): భూసార పరీక్షల ద్వారా వ్యవసాయ సాగు పెట్టు బడి వ్యయం తగ్గడంతోపాటు అధిక పంట దిగుబడి సాధించవచ్చునని జిల్లా వనరుల సహాయ సంచాలకులు ఝాన్సీ అన్నారు. మండలంలోని చినపాచాలగ్గా రైతు సేవా కేంద్రంలో శుక్రవారం భూసార పరీక్షలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రెండేళ్లకు ఒకసారి రైతులు వారి సాగు భూముల మట్టిని భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎ.రమేశ్‌బాబు, చినపాచిల, కొమిర ఎంపీఈఓలు ఎ.శ్రీనివాస్, ఎం. కామేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

**బుచ్చెయ్యపేట:** మండలంలో చిన్నప్పన్నపాలెం లో శుక్రవారం రైతు సేవా కేంద్రం ద్వారా వేరుశనగ, మినుము, విత్తనాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొండా వెంకటరమణ, లక్ష్మణమూర్తి అగ్రికల్చర్ అసిస్టెంట్ హేమంత్ చిరంజీవి, సకల ఈశ్వరరావు పాల్గొన్నారు.

**మాడుగుల రూరల్:** వీరవిల్లిఅగ్రహారంలో రైతులకు భూసార పరీక్షలపై ఏవో అనసూయ అవగాహన సమావేశం నిర్వహించారు. సిబ్బంది గౌరినాయుడు, రైతులు పాల్గొన్నారు.

**చీడికాడ:** భూసార పరీక్షల ఆధారంగానే పొలాలకు ఎరువులను వినియోగించాలని జిల్లా వనరుల కేంద్రం ఏవో మాధురిశరణ్ కోరారు. అప్పలరాజుపురం రైతుసేవా కేంద్రంలో రైతులతో శుక్రవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కురచా జయమ్మ, సర్పంచ్ చుక్క అప్పలనాయుడు, స్థానిక ఏవో ఎ.కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

## 19న మెగా రక్తదాన శిబిరం

చోడవరం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ, ఉషోదయ, విద్యార్థి డిగ్రీ కళాశాలల్లో ఈనెల 19న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకుడు, విశ్వనాథ టైప్ ఇనిస్టిట్యూట్ బాబ్జి తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్, లెక్చరర్ల చేతుల మీదుగా మెగా రక్తదాన శిబిరం పోస్టర్లను ఆవిష్కరించారు.

## ఆర్మీకి ఎంపికైన అభ్యర్థికి సన్మానం

బుచ్చెయ్యపేట డిసెంబరు 5(ఆంధ్ర జ్యోతి): మండలంలోని కేపీఅగ్రహారంలో తొలిసారిగా ఆర్మీకి ఎంపికైన కొనమంచిలి దుర్గాప్రసాద్‌కు శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ దేవర అప్పారావు, ఉపాధ్యాయులు, నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కారిడార్ భూములు పరిశీలించిన యువరాజ్



కారిడార్ భూముల మ్యాప్‌లను పరిశీలిస్తున్న పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్

నక్కపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ భూములను రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ శుక్రవారం పరిశీలించారు. ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ పరిశ్రమలకు కేటాయించిన భూముల భౌగోళిక సరిహద్దులను ఆయన మ్యాప్‌ల ద్వారా పరిశీలించారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని సిద్ధం చేయాలని ఈ సందర్భంగా అధికారులను యువరాజ్ ఆదేశించారు. కారిడార్ భూముల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రహదారులు ఇతర గ్రామాలకు అనుసంధానంగా ఉన్నాయా? లేదా? అనే అంశంపై ఆరా తీశారు. ఆయన వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత, ఏపీఐఐసీ జడ్‌ఎం నరసింహారావు, తహశీల్దార్ నరసింహమూర్తి ఉన్నారు.

# 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా వీఈఆర్ అభివృద్ధి

**విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ సీఈఓ యువరాజ్**

**2032 నాటికి 120 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మార్చాలనేది లక్ష్యం**



సమావేశంలో మాట్లాడుతున్న వీఈఆర్ సీఈఓ యువరాజ్. హాజరైన కలెక్టర్

విశాఖపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్)లో 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కీలక రంగాలను అభివృద్ధి చేయాల్సి ఉందని పరిశ్రమల శాఖ సెక్రటరీ, వీఈఆర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) యువరాజ్ అన్నారు. విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం ఈ ప్రాంత ఐఏఎస్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నీతి ఆయోగ్ సూచనల మేరకు 21,880 చ.కి.మీ. విస్తీర్ణంలో వీఈఆర్ ప్రాజెక్టును ప్రతిపాదించారన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాల అభివృద్ధి ధ్యేయంగా ఇది ఏర్పాటైందన్నారు. దీనిని 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మార్చాలనేది సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన లక్ష్యంగా పేర్కొన్నారు. దీనిని సాధించడానికి పోర్టుల ద్వారా వ్యాపార అవకాశాలు విస్తృతం చేయడం, ఐటీ హబ్‌లు, ఇన్నోవేషన్ కేంద్రాల అభివృద్ధి, వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను బలోపేతం చేయడం, పర్యాటక రంగాన్ని విస్తృతంగా ప్రోత్సహించడం, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను పెంపొందించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, రైల్వే, రోడ్లు, పోర్టులను అభివృద్ధి చేయడం వంటివి ప్రణాళికలో పొందుపరిచామన్నారు. విశాఖపట్నం ప్రస్తుతం ప్రధానంగా పోర్టులు, భారీ పరిశ్రమలు, ప్రత్యేక ఆర్థిక మండళ్లు, సముద్ర ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా బలోపేతంగా ఉందన్నారు. మిగిలిన రంగాలను కూడా సీఎం చంద్రబాబు ఆదేశం మేరకు ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ ప్రతినిధి ఎస్.కిశోర్, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కమిషనర్ రమేశ్, కార్యదర్శి మురళీకృష్ణ, సీయూపీ శిల్ప, ఈఈలు భవానీశంకర్, మధుసూదనరావు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా కేసులో నిందితుడికి జైలు

» జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గంజాయి రవాణా కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల తొమ్మిది నెలలు కఠిన కారాగార శిక్ష పడినట్టు ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సీపట్నం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో 2022వ సంవత్సరంలోని గంజాయి రవాణా చేస్తూ రిజేశ్ అనే యువకుడు పోలీసులకు పట్టుబడ్డారన్నారు. అప్పటి ఎస్ఐ రమేశ్ అరెస్టు చేయడంతో పాటు కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. నేరం రుజువు కావడంతో విశాఖపట్నం ఒకటవ అదనపు జిల్లా అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.వెంకటరమణ శుక్రవారం పై విధంగా తీర్పు చెప్పారని ఎస్పీ తెలిపారు.



# ఆస్తుల కంటే చదువు ముఖ్యం

» స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆస్తుల కంటే చదువు ముఖ్యమని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. పట్టణంలో ఐదు రోడ్ల కూడలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మెయిన్)లో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్ మీటింగ్ 3.0 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తులు, అంతస్తులు కంటే చదువు చాలా అవసరమన్నారు. చదువు లేకపోతే సమాజంలో రాణించడం కష్టమన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ప్రతీ రోజు పది నిమిషాలు సమయం కేటాయించాలని సూచించారు. పూర్వం డిగ్రీ చదువుకోవాలంటే కాకినాడ, అనకాపల్లి వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక నర్సీపట్నం డిగ్రీ కళాశాల మంజూరు చేశారని ఆయన తెలిపారు. ఇప్పుడు ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలలు కూడా అందుబాటులోకి వచ్చాయన్నారు. తల్లిదండ్రులు ప్రతి రోజూ పిల్లల కోసం కొద్ది సేపు సమయం కేటాయించి, వారు ఏమి చదవాలని కోరుకుంటున్నారో అడిగి తెలుసుకోవాలని సూచించారు. నర్సీపట్నం ప్రాంతానికి చెందిన కిల్లాడ సత్యనారాయణ కష్టపడి చదువుకొని ఐపీఎస్ సాధించి ఉత్తరప్రదేశ్‌లో డీజీపీ స్థాయికి వెళ్లారని స్పీకర్ గుర్తు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జి సూర్యచంద్ర, 24వ వార్డు కౌన్సిలర్ దనిమిరెడ్డి మధుబాబు, తహశీల్దార్ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

# విలువలతో విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం

» రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

» ఉత్సాహంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న హోం మంత్రి వంగలపూడి అనిత

పాయకరావుపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విలువలతో కూడిన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో మంత్రి మాట్లాడారు. విద్య కేవలం మార్కుల వరకే పరిమితం కాకుండా విలువలు కూడా ముఖ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య అందించేందుకు ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. ఉపాధ్యాయులు శనివారం రోజున నో బ్యాగ్ డే అమలు చేయాలన్నారు. తల్లిదండ్రులు కూడా ఇంటి వద్ద పిల్లలకు సంస్కారం, పెద్దల పట్ల గౌరవం నేర్పాలని సూచించారు. అలాగే పిల్లల నడవడికపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని చెప్పారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. నక్కపల్లి ప్రాంతం నుంచి జాతీయస్థాయిలో హాకీ క్రీడాకారులు రాణిస్తున్నారని ప్రశంసించారు.

పాయకరావుపేట నియోజకవర్గంలో టెన్త్ చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లు ఇస్తామని మంత్రి ప్రకటించారు. అలాగే టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజును కూడా తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు విద్యార్థులు పాయకరావుపేట మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యపై ప్రస్తావించడంతో, మెయిన్ రోడ్డును రూ.4.7 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌తో అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. అంతకుముందు పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్య, సౌకర్యాలను వివరించారు. అదేవిధంగా పలువురు విద్యార్థినులు చేసిన కరాటే ప్రదర్శనలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం పూర్తయిన తరువాత హోం మంత్రి అనిత వేదిక నుంచి దిగి విద్యార్థులు కూర్చున్న చోటకు వెళ్లి అందరితో కరచాలనం చేయడంతో పాటు సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతి, జడ్పీటీసీ సభ్యులు లంక సూరిబాబు, డిప్యూటీ డీఈవో అప్పారావు, ఎంఈవోలు కేఎస్.గాంధీ, రమేశ్‌బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్, విశ్రాంత ఉపాధ్యాయులు కేఆర్‌జే.శర్మ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నాటక అకాడమి డైరెక్టర్ పల్లా విలియంకేరీ, పీఏసీఎస్‌ల చైర్ పర్సన్లు దేవవరపు రాజుబాబు, చిక్కాల శ్రీను, టీడీపీ మండల అధ్యక్షుడు చించెలపు ప్రదీప్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు పి.రవిరాజు, అధిక సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విధుల నుంచి గెస్ట్ లెక్చరర్ తొలగింపు

చింతపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని దండించిన గెస్ట్ లెక్చరర్‌ను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ విధుల నుంచి తొలగించారు. ఈ నెల 3న వృక్షశాస్త్రం తరగతిలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థి బండి జయంత్ హోంవర్కు చూపించలేదని అతిథి అధ్యాపకుడు హరినాయక్ ఆజాద్ కర్రతో తీవ్రంగా కొట్టడంతో పాటు బూటు కాలుతో తన్నిన విషయం తెలిసిందే. గెస్ట్ లెక్చరర్ దాష్టీకంపై పత్రికల్లో కథనాలు రావడంతో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ అరకులోయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్‌తో గురువారం విచారణ చేయించారు. ప్రిన్సిపాల్ కుమార్ ఇచ్చిన విచారణ నివేదిక ఆధారంగా శుక్రవారం గెస్ట్ లెక్చరర్‌ను విధుల నుంచి తొలగిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఉద్యానంపై నిర్లక్ష్యం!

... 5వ పేజీ తరువాయి

కేంద్రాల నిర్వహణను గాలికొదిలేసింది. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క ఏడాది కూడా ఉద్యాన కేంద్రాల నిర్వహణకు రూపాయి కూడా ఇవ్వలేదు. దీంతో ఆయా కేంద్రాలు నిర్వీర్యం అయ్యాయి. అనకాపల్లి పట్టణంలో ఎనిమిది ఎకరాల్లో, అనకాపల్లి మండలం కుంచంగిలో 14 ఎకరాల్లో, సబ్బవరం మండలం వైఎన్‌పాలెంలో 16 ఎకరాల్లో ఉద్యాన శిక్షణ క్షేత్రాలు ఉన్నాయి. నిర్వహణ కోసం కొన్నేళ్లుగా నిధులు విడుదల కాకపోవడంతో కుంచంగి, వైఎన్ పాలెంలలో క్షేత్రాలు కళ తప్పాయి. అనకాపల్లి పట్టణంలోని కేంద్రంలో ఒక ప్రైవేటు వ్యక్తి మొక్కల పెంపకం చేపట్టారు. కుంచంగి, వైఎన్ పాలెంలో రైతులకు శిక్షణ సంగతి అటుంచి.. కనీసం నర్సరీలను కూడా నిర్వహించడలేదు. వాస్తవానికి ఈ కేంద్రాల్లో అధిక దిగుబడి ఇచ్చే పండ్ల మొక్కలు, కూరగాయ విత్తనాలు, పూల తోటలకు నారును పెంచి రైతులకు అందజేయాలి. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ ఇవ్వాలి. కానీ ఐదారేళ్ల నుంచి ఈ కార్యక్రమాలు ఏవీ జరగకపోవడంతో ఉద్యాన పంటలను సాగు చేసే రైతులు ప్రైవేటు నర్సరీలు, వ్యాపారుల నుంచి అధిక ధరలకు పండ్ల మొక్కలు, కూరగాయలు, పూల పంటల నారును కొనుగోలు చేయాల్సి వస్తున్నది.

కుంచంగి ఉద్యాన శిక్షణ కేంద్రంలో భవనాల చుట్టూ తుప్పలు పెరిగిపోయాయి. పైకప్పు రేకులు దొంగలపాలయ్యాయి. ఇక్కడ సుమారు ఏడు ఎకరాల్లో కొబ్బరి, ఐదు ఎకరాల్లో జీడిమామిడి, రెండు ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నట్టు ఉద్యాన శాఖ రికార్డుల్లో వుంది. కానీ నిర్వహణ కొరవడడంతో కొబ్బరి, జీడిమామిడి చెట్లలో చాలా వరకు నేలకొరిగాయి. వైఎన్ పాలెంలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. ఉద్యాన శాఖాధికారులు కుంచంగి, వైఎన్ పాలెం కేంద్రాలలో కొబ్బరి దిగుబడులను విక్రయించి, వచ్చిన డబ్బులను వాచ్‌మన్లకు జీతాలు చెల్లిస్తున్నారు.



నిర్వహణ కొరవడడంతో నేలకొరిగిన కొబ్బరి చెట్లు

### ప్రభుత్వంపై ఆశలు...

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తున్నది. ఇందులో భాగంగా రైతులకు శిక్షణ శిబిరాలు, తక్కువ ధరకు మొక్కలు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించింది. మేరకు జిల్లా అధికారులకు మార్గదర్శకాలు జారీ అయ్యాయి. కుంచంగి, వైఎన్ పాలెం ఉద్యాన కేంద్రాలను తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు జిల్లా ఉద్యాన శాఖాధికారులు చర్యలుచేపట్టారు. ఈ కేంద్రాల్లో నీటి సదుపాయం పనులకు అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు జిల్లా ఉద్యాన శాఖాధికారి శిరీషా 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి తెలిపారు. అదే విధంగా రైతులకు లాభదాయకంగా ఉండే ఉద్యాన పంటల నర్సరీల పెంపకానికి ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్టు చెప్పారు. ఆమోదం లభించగానే కుంచంగి, వైఎన్ పాలెం ఉద్యాన కేంద్రాల్లో రైతు శిక్షణ శిబిరాలతోపాటు నర్సరీల పెంపకం చేపడతామని ఆమె తెలిపారు.

# గుడి... వెనుకబడి

... 5వ పేజీ తరువాయి

అభిప్రాయాలు తీసుకుంటోంది. దర్శనం సంతృప్తిగా జరిగిందా?, తాగునీరు, ఇతర మౌలిక వసతులు బాగున్నాయా?, ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా?, ఆలయ ప్రాంగణాల్లో పారిశుధ్యం ఎలా ఉంది?...అనే అంశాలపై అభిప్రాయాలు తీసుకుంటోంది. జాయింట్ కమిషనర్ స్థాయి అధికారి కలిగిన ఆలయాలను ఒక విభాగంలో, డిప్యూటీ కమిషనర్ స్థాయి కలిగిన ఆలయాలను మరో విభాగంలో చేర్చింది. ద్వారకా తిరుమల, శ్రీశైలం, శ్రీకాళహస్తి, సింహాచలం, కాణిపాకం, అన్నవరం, విజయవాడ కనకదుర్గ గుడి మొదటి విభాగంలో ఉన్నాయి. ఈ ఏడు ఆలయాలకు భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాల ప్రకారం ర్యాంకింగ్ ఇవ్వగా సింహాచలం ఐదో స్థానంలో నిలిచింది. ప్రసాదం తాజాగా, రుచిగా లేదని తెలియడంతో ఆరు ర్యాంక్ వచ్చింది. తాగునీరు, మౌలిక వసతులు, పారిశుధ్యం విషయంలో 5వ ర్యాంకు, దర్శనాల్లో 4వ ర్యాంకు వచ్చింది. దీంతో సింహాచలంలో ప్రసాదం నాణ్యత పెంచాలని, వసతులు మెరుగుపరచాలని సీఎస్ విజయానంద్ సూచించారు.

### కనకమహాలక్ష్మి ఆలయంలో

డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారి కలిగిన ఆలయాల విభాగంలో కనకమహాలక్ష్మి ఆలయం ఉంది. రాష్ట్రంలో 14 ఆలయాలను ఈ విభాగంలో చేర్చి అభిప్రాయాలు తీసుకున్నారు. ఓవరాల్‌గా చూసుకుంటే కనకమహాలక్ష్మి ఆలయం 7వ స్థానంలో నిలిచింది. భక్తులకు దర్శనాలు కల్పించడంలోను అదే 7వ ర్యాంక్ వచ్చింది. తాగునీరు, వసతుల విషయంలో 6వ ర్యాంకు, ప్రసాదం రుచి, నాణ్యతలో 6, పారిశుధ్యం విషయంలో 5వ ర్యాంకు వచ్చాయి.

ఈ ఆలయంలో సమన్వయలోపం ఉందని అధికారులు గుర్తించారు. తాజాగా గురువారం జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కూడా ఇతర విభాగాల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని ఈఓ శోభారాణికి సూచించారు. కలెక్టర్ కూడా రెండుసార్లు ఆలయాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. మరింత ఫోకస్ పెడతామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ గురువారం జరిగిన సమీక్షలో సీఎస్ విజయానంద్‌కు చెప్పారు.

## క్రైం... crime news

## సింహాచలంలో ఇద్దరి ఆత్మహత్య

» ప్రైవేటు లాడ్జిలో ఘటన

» మృతులు గాజువాకకు చెందిన తల్లీకుమారులు

సింహాచలం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు లాడ్జిలో గది అద్దెకు తీసుకున్న తల్లీ కుమారులు రెండు ఫ్యాన్‌లకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన జీవీఎంసీ 98వ వార్డు పరిధి పోస్టాఫీస్ వీధిలోని ప్రైవేటు లాడ్జిలో శుక్రవారం వెలుగుచూసింది. గోపాలపట్నం సీఐ ఎల్ఎస్ నాయుడు, లాడ్జి యజమాని తెలిపిన వివరాల మేరకు...గాజువాక ప్రాంతానికి చెందిన కుడిపూడి శివానందస్వామి భార్య నీలావతి (59), కుమారుడు గయప్రాంజన్(39) గురువారం సాయంత్రం ఆరు గంటల సమయంలో పాత పోస్టాఫీసు వీధిలోని ఓ లాడ్జిలో గదిని అద్దెకు తీసుకున్నారు. దాని గడువు శుక్రవారం సాయంత్రంతో ముగియడంతో లాడ్జి సిబ్బంది వారితో మాట్లాడేందుకు ఫోన్ చేయగా స్పందించలేదు. దాంతో గది వద్దకు వెళ్లి చూడగా తలుపులు వేసి ఉండడం, లోపలి నుంచి ఎంతకీ సమాధానం రాకపోవడంతో అనుమానం వచ్చి స్థానిక బ్లూకోట్ కానిస్టేబుల్‌కు సమాచారం ఇచ్చారు. అతను వచ్చి గది కిటికీ అద్దాలు పగులగొట్టి చూడగా తల్లి, కుమారులు చెరో ఫ్యాన్‌కు చీరలతో ఉరివేసుకుని ఉన్నారు. దీంతో వెంటనే సీఐ ఎల్.ఎస్.నాయుడుకు విషయాన్ని తెలియపరిచారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ తలుపులు తెరిచి పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి, కేసు నమోదు చేశారు. ఎస్ఐ రామారావు దర్యాప్తు చేస్తున్నారు. కాగా తల్లీ కుమారుల మృతికి కారణాలు తెలియాల్సి ఉందని సీఐ చెప్పారు.

### విద్యుదాఘాతంతో యువకుడికి తీవ్ర గాయాలు

కృష్ణాదేవిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. గొలుగొండ మండలం ఏఎల్‌పురం గ్రామానికి చెందిన మాకిరెడ్డి నాయుడు వెల్డర్‌గా పనిచేస్తున్నారు. పది రోజులు క్రితం రాయితీ సోలార్‌ను తన వెల్డింగ్ రేకులషెడ్డుపై బిగించారు. శుక్రవారం సోలార్ ఉద్యోగి వచ్చి రేకు షెడ్డుపై సోలార్‌తో నాయుడు లోకేషన్ పోటో తీసేందుకు ఇద్దరూ వెళ్లారు. దీంతో ఫొటో తీసి చూడగా ఎండకు బాగా రాకపోవడంతే, సెల్‌ఫోన్ తీసుకుని రేకుల షెడ్డుపై తిరుగూ ఫొటోలు పరిశీలిస్తున్న సమయంలో రేకుల షెడ్డుపై ఉన్న 11 కేవీ విద్యుత్ వైరు తగిలి షాక్‌తో నేలకొరిగాడు. కుటుంబీకులు వెంటనే కృష్ణాదేవిపేట పీహెచ్‌సీలో చేర్చారు. డాక్టర్ ఎస్.గాయత్రి ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్య సేవల కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### నాలుగు కిలోల గంజాయితో ఒకరి అరెస్టు

రావికమతం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నాలుగు కిలోల గంజాయితో ఓ వ్యక్తిని అరెస్టు చేశామని ఎస్ఐ ఎం.రఘువర్మ తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలోని తేని జిల్లా పిరమళపట్టు గ్రామానికి చెందిన రాధ అనే వ్యక్తి శుక్రవారం ఉదయం ఒడిశా నుంచి బ్యాగులో నాలుగు కిలోల గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నామని చెప్పారు. అతని నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని ఎస్ఐ చెప్పారు.

### 15 మందిపై కేసు నమోదు

» సీఐ చంద్రశేఖర్



కూల్చివేసిన భవనం ఇదే..

అచ్యుతాపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలో దుప్పితూరు రెవెన్యూ పరిధిలోని భోగాపురం గ్రామంలో నిర్మిస్తున్న భవనం, పశువుల పాకలను పలువురు కూల్చివేశారన్న ఫిర్యాదు మేరకు 15 మందిపై కేసులు నమోదు చేశామని సీఐ ఆర్‌వీవీఎస్ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. నిర్మాణంలో ఉన్న కట్టడాలను బుధవారం రాత్రి కూల్చివేశారని పైల వెంకటస్వామి ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు అచ్యుతాపురం జడ్పీటీసీ సభ్యుడు లాలం రాంబాబు, ఆయన సోదరుడుతో పాటు 15 మందిపై కేసులు నమోదు చేశామన్నారు.

# బడిలో పండుగ!

... 5వ పేజీ తరువాయి



పాఠశాలలో విద్యార్థులతో భోజనం చేస్తున్న యూఎఫ్‌ఐడీసీ చైర్మన్ పీలా గోవింద్

నిర్వహించిన ఈ సమావేశాల్లో ఆయా విద్యా సంస్థల్లో చేపట్టాల్సిన అభివృద్ధి ప్రణాళికలపై చర్చలు జరిపి, పలు సూచనలు చేశారు. తరువాత ఆటపాటలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సరదాగా గడిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మధ్యాహ్నం పాఠశాలలోనే విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. నర్సీపట్నంలో జడ్పీ ఉన్నత పాఠశాల, గొలుగొండ మండలం జోగంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశాలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పాయకరావుపేటలో జరిగిన సమావేశానికి హోం మంత్రి వగలపూడి అనిత ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కె.కోటపాడు మండలం గొల్లలపాలెం కేజీబీవీలో, దేవరాపల్లి మండలం తెనుగుపూడిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చోడవరంలోని కొత్తూరు బాలికల ఉన్నత పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాలలో, బుచ్చెయ్యపేట మండలం వడ్డాది కేపీడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఎలమంచిలి మండలం ఏటికొప్పాక జడ్పీ ఉన్నత పాఠశాలలో, అనకాపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సిరసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పీటీఎంలకు హాజరై ప్రసంగించారు. కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ అక్కిరెడ్డిపాలెం పాఠశాలలో, పీవీజీ కుమార్ మాడుగుల జడ్పీ ఉన్నత పాఠశాలలో, గండి బాబ్జీ సబ్బవరం మండలం మల్లునాయుడుపాలెం పాఠశాలలో జరిగిన సమావేశాలకు హాజరయ్యారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం

... 5వ పేజీ తరువాయి

వుంచాలని సూచించారు. ఉపాధి హామీ పథకం నిధులతో పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేయిస్తున్నామని, విద్యార్థులు క్రీడల్లో బాగా రాణించేలా ఉపాధ్యాయులు, పీఈటీలు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఇన్‌చార్జి తహసీల్దార్ రామారావు, ఇన్‌చార్జి ఎంఈవో సత్యనారాయణ, హెచ్‌ఎం నాగభూషణం, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు చిటికెల తారకవేణుగోపాల్, టీడీపీ నాయకులు అడిగర్ల అప్పలనాయుడు, చిటికెల సాంబమూర్తి, సుర్ల బాబ్జి, మురళి, పుల్లేటికుర్తి రమేష్, నర్సీపట్నం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రాజాన వీరసూర్యచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**చికెన్ ధరలు**

| బ్యాగ్ | రూ.లలో |
|---|---|
| రైతు ధర | 118.00 |
| లైవ్ ధర | 138.00 |
| విత్ స్కిన్ | 246.00 |
| స్కిన్ లెస్ | 256.00 |

**కోడి గుడ్లు (నెక్)**

| వంద గుడ్లు | రూ.లలో |
|---|---|
| విశాఖపట్నం | 640 |
| విజయనగరం | 644 |
| శ్రీకాకుళం | 644 |